## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:267 | బుధవారం ఏప్రిల్ 29, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని నరేంద్ర మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరై.. రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఆ రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు. సిక్కిం ఆర్థికవ్యవస్థకు పర్యాటక రంగమే ప్రధాన ఆధారమని.. అందువల్లే రాష్ట్రంలో పర్యాటకాన్ని మరింత పెంచేందుకు కేంద్రం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇందులోభాగంగానే పశ్చిమ బెంగాల్‌లోని బాగ్‌డోగ్రా నుంచి ఎక్స్‌ప్రెస్‌వే, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలో రోప్‌వే, స్కైవే వంటి ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తాయన్నారు.

2లో..

- సరదాగా ఫుట్‌బాల్: సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా గ్యాంగ్‌టక్‌లో యువ క్రీడాకారులతో కలిసి ప్రధాని మోదీ సరదాగా ఫుట్‌బాల్ ఆడారు.
- సోషల్ మీడియాలో వైరల్: స్పోర్ట్స్ దుస్తుల్లో ప్రధాని చిన్నారులతో కలిసి ఆడుతున్న ఫొటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి.
- అభివృద్ధి ప్రాజెక్టులు: ఈ పర్యటనలో భాగంగా సుమారు రూ.4,000 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను ప్రధాని ప్రారంభించారు.
- పర్యాటక రంగానికి ఊతం: సిక్కిం ఆర్థిక వ్యవస్థకు కీలకమైన పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు బాగ్‌డోగ్రా ఎక్స్‌ప్రెస్‌వే, రోప్‌వే, స్కైవే వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

## ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు: రాజ్‌నాథ్ సింగ్



ఉగ్రవాదంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పదన్నారు. కిర్గిస్థాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

2లో..

- కఠిన హెచ్చరిక: ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు తప్పనిసరిగా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు.
- ఆపరేషన్ సిందూర్: గతేడాది పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రస్తావిస్తూ, ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా భారత్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు.
- సీమాంతర ఉగ్రవాదం: పాకిస్థాన్ పేరు ఎత్తకుండానే.. ప్రభుత్వ మద్దతుతో సాగే సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదని పిలుపునిచ్చారు.

## నువ్వు 'సింగం' అయితే.. నేను 'పుష్ప': ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌కు టీఎంసీ నేత కౌంటర్



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఈ క్రమంలో దక్షిణ 24 పరగణాలు జిల్లాలోని ఫాల్టా నియోజకవర్గంలో కొన్నిచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన నేతలను, కార్యకర్తలను పోలింగ్ విధుల్లో ఉన్న ఓ ఐపీఎస్ అధికారి బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ ఆ పార్టీ నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐపీఎస్ అధికారి 'సింగం' అయితే.. తాను 'పుష్ప' అని కౌంటర్ ఇచ్చారు.

2లో..

## సింహాచలం అప్పన్నను దర్శించుకున్న సీఎం చంద్రబాబు





విశాఖ: సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని సీఎం చంద్రబాబు దర్శించుకున్నారు. సీఎంతోపాటు కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోం మంత్రి అనిత స్వామివారి సేవలో పాల్గొన్నారు. వీరికి పూర్ణ కుంభంతో వేద పండితులు స్వాగతం పలికి వేదాశీర్వచనాలు ఇచ్చారు. అనంతరం సిరిపురం వీఎంఆర్‌డీఏకు సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెళ్లారు. రైల్వే జోన్ కార్యాలయాన్ని సందర్శించారు.

## ఐటీలో హైదరాబాద్ కంటే మెరుగ్గా విశాఖను మారుస్తాం: లోకేశ్



విశాఖ: పదేళ్లలోనే విశాఖ నగరం ఐటీ హబ్‌గా మారుతుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గూగుల్ ఆధ్వర్యంలో విశాఖలో ఏఐ శక్తి కాన్‌క్లేవ్ జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని మాట్లాడారు. "ఐటీ అభివృద్ధిలో హైదరాబాద్ కంటే మెరుగ్గా విశాఖను మారుస్తాం. విశాఖలో పూర్తి ఎకో సిస్టమ్ తయారు చేస్తున్నాం. డేటా సెంటర్లు తేవడమే కాదు.. వాటి నిర్వహణ కూడా కీలకం. పరిశ్రమలను తెచ్చి యువతకు ఉపాధి కల్పించమే మా లక్ష్యం. ఏపీకి వచ్చిన ప్రతి పరిశ్రమకు ప్రభుత్వ అండదండలు ఉంటాయి. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు, సంస్థల పురోగతిపై ప్రతి వారం సమీక్ష చేపడతాం" అని లోకేశ్

## ఫ్యూచర్ కోసమే... సిటీ నిర్మాణం

ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక

60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం

గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి

- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషి చేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్





### ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సిఎం రేవంత్ శంకుస్థాపన

ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు.



2లో..

## సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

**అలాంటి పోలీస్ అధికారులను వదలం మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్కత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు.

## లారీని ఢీకొన్న స్లీపర్ బస్సు

ముగ్గురు వ్యక్తులకు గాయాలు




2లో..

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల



2లో..

## పెట్రోల్, డీజిల్‌ను దారి మళ్లించే బంకులపై కఠిన చర్యలు

బంకుల్లో ఇంధన కొరతపై మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష చేపట్టారు.



2లో..

# అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 28, 2026:**
అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మన కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి కార్యాలయ రికార్డులు, దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్: దక్షిణాది రాష్ట్రాల సెల్ఫ్‌గోల్!

ఏప్రిల్ 16, 17 తేదీలలో జరిగిన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు వాడివేడిగా ముగిశాయి. ఎండాకాలం దుమారాన్ని తలపించేలా మాటల దాడులు హోరెత్తాయి. వేడి చల్లారాక ఇప్పుడు వెలుతురు ప్రసరిస్తోంది. ఆవేశం స్థిమితపడి తర్కం, ఆత్మవిమర్శ మొదలయ్యాయి. గెలుపోటములకు అతీతంగా ఏదో అసాధారణ పరిణామం అత్యున్నత చట్టసభలో చోటుచేసుకుందని అర్థమవసాగింది. అనుమానం పెనుభూతమై అసలుకే మోసం తెచ్చుకున్నామా? అనే మీమాంస మొదలైంది. లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు మూడోవంతు సీట్లు పదిహేనేళ్ల పాటు విధిగా కేటాయించటం ఇప్పటికే 106వ సవరణ రూపేణా రాజ్యాంగంలో భాగమైంది. ఇప్పుడు లోక్‌సభలో వీగిపోయిన 131వ సవరణ ద్వారా రెండు కీలక మార్పులకు సంకల్పించారు. మహిళలకు సీట్ల కేటాయింపు, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)ను 2026 జనగణనతో సంబంధం లేకుండా చేయటం; లోక్‌సభ సభ్యుల సంఖ్యను యాభై శాతం పెంచటం. 2026 జనగణన పూర్తయ్యేవరకూ వేచివుండాల్సిన అవసరం లేకుండా నియోజకవర్గాల పునర్విభజనను వేగవంతం చేయటం, 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే ఆ ప్రక్రియను పూర్తి చేయటం ఇందులో సానుకూలాంశం. గత 25 ఏళ్లకు పైగా, పట్టణీకరణ శరవేగంగా పెరుగుతోంది. దీంతో, నియోజకవర్గాల మధ్య పరిమాణంలో అంతరం అంతకంతకూ పెరుగుతోంది. ఉదాహరణకు, గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలోని మల్కాజిగిరి నియోజకవర్గ జనాభా 50 లక్షలకు పైగా ఉంది. కాబట్టి, డీలిమిటేషన్ అవసరం. వీగిపోయిన బిల్లులు పార్లమెంటుకిచ్చిన అధికారమల్లా-- డీలిమిటేషన్‌కు ప్రాతిపదికగా తీసుకోవాల్సిన జనగణన సంవత్సరాన్ని నిర్ణయించటం. 2029 నాటికల్లా మొత్తం పునర్విభజనను పూర్తిచేయటానికి.. ఇప్పటివరకూ చివరిగా అందుబాటులో ఉన్న 2011 డీలిమిటేషన్ గణాంకాలను పార్లమెంటు ఆధారంగా చేసుకుంది. సభలో అధికారిక ప్రకటనలు ఈ మేరకు సూచించాయి. లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచటం అనేకమందిలో ఉత్కంఠ రేపినట్లు కనిపిస్తోంది. కానీ మహిళా రిజర్వేషన్ లేదా రాష్ట్రాలకు సీట్ల కేటాయింపు అంశాలకు, దీనికి ప్రత్యక్ష సంబంధమేమీ ఉండదు. మన జనాభా భారీగా పెరిగిన రీత్యా, ప్రతినిధుల సంఖ్యను పెంచటం సబబైన ప్రతిపాదన. కానీ సగటు రాజకీయంలో కొట్టుకుపోకుండా పరిశీలిస్తే.. మహిళా ప్రాతినిధ్యం నేపథ్యంలో లోక్‌సభ బలాన్ని పెంచటం వల్ల ఒక నిజమైన ప్రయోజనాన్ని మనం గమనించవచ్చు. దీనివల్ల, ప్రస్తుతం సభ్యులుగా ఉన్నవారిలో చాలామంది బలవంతంగా తమ స్థానాల్ని ఖాళీ చేయాల్సిన పరిస్థితి తలెత్తదు. అదే, సీట్ల సంఖ్యను పెంచకుండా మహిళలకు రిజర్వేషన్ అంటే... పురుష రాజకీయవేత్తలు చాలా సందర్భాల్లో తమ కుటుంబాల్లోని మహిళల్ని కీలుబొమ్మ అభ్యర్థులుగా నిలబెడతారు. ఇదేమీ అకారణ భయం కాదు. అప్పుడు మహిళా సాధికారత మొక్కుబడి తంతులా మారుతుంది. ఇస్తినమ్మ వాయనం, పుచ్చుకుంటినమ్మ వాయనం పద్ధతిలో నిజమైన నాయకత్వం ఆవిష్కృతమవదు. ఇప్పటికే మన స్థానిక ప్రభుత్వాల్లో 'పంచ్‌పతులు'గా పిలుచుకునే ఓ ఆనవాయితీ ప్రబలింది. అక్కడ మహిళలు రిజర్వేషన్ ద్వారా ఎన్నికైనా, పేరుకే నాయకురాళ్లు. ఆవిడ భర్తో, తండ్రో నిజమైన అధికారాన్ని చలాయిస్తారు. ఈ కోణంలో లోక్‌సభ సీట్ల సంఖ్యను పెంచటం మహిళా రిజర్వేషన్లకు సంబంధించి ప్రాధాన్యాంశం. ఇది మినహాయించి.. లోక్‌సభ బలానికి, రిజర్వేషన్లకు సంబంధం లేదు. కానీ, ప్రభుత్వం పరిష్కరించటానికి ప్రయత్నించిన పెద్ద సవాలు-- లోక్‌సభలో రాష్ట్రాలకు సీట్ల కేటాయింపు.

# సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి
అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు. రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై అక్రమ పోస్టులు పెడుతున్నారని పోలీసులకు క్రిశాంక్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లపై కేసులు పెట్టాల్సింది పోయి ఫిర్యాదు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు పెట్టారని మండిపడ్డారు. నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. బెయిల్ ఇవ్వాల్సిన కేసును పాత కేసులు చూపెట్టి జైల్లో వేశారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే కేసు పెడతారా అని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు.

# లారీని ఢీకొన్న స్లీపర్ బస్సు

### ముగ్గురు వ్యక్తులకు గాయాలు

మొదటిపేజీ తరువాయి
ఎస్ రాయవరం మండలం అడ్డురోడ్డు వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న లారీని ప్రైవేట్ స్లీపర్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. విశాఖపట్నం నుంచి విజయవాడ వెళ్తున్న బస్సు అడ్డురోడ్డు వద్దకు చేరుకున్న సమయంలో వంతెనపై నిలిచి ఉన్న లారీని, బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ముగ్గురు వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం ఒక పక్క పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదంపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై రమేష్ తెలిపారు.

# గూగుల్ ..ఎపికి గేమ్ ఛేంజర్

### పూడి శ్రీహరికి సుప్రీంలో చుక్కెదురు

### ముందస్తు బెయిల్ నిరాకరించిన కోర్టు



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటోల మార్ఫింగ్ కేసులో మాజీ సీఎం జగన్ సీపీఆర్‌వోగా పని చేసిన పూడి శ్రీహరికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు, మధ్యంతర ఉపశమనం కలిగించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ కేసులో పూడి శ్రీహరిని రిమాండ్‌కు అప్పగించాలంటూ గతంలో పోలీసులు కుప్పం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అంగీకరించలేదు. దీంతో పోలీసులు హైకోర్టును ఆశ్రయించగా.. కుప్పం కోర్టు ఆదేశాలను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ.. విచారణకు సహకరించాలని పూడి శ్రీహరిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం కుప్పం కోర్టు ఆదేశాలను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది.

# ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి
అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో, భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్‌ఆర్‌ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు. ఇకపోతే
కేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్ట్రానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు.
మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు.
ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని నరేంద్ర మోదీ

మొదటిపేజీ తరువాయి
ఈసందర్భంగా గతేడాది జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి గురించి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. ఈ ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందన్నారు. దీని అనంతరం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి.. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని భారత్ నిరూపించిందన్నారు. ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. ఈసందర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా.. ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్ర దాడులను అస్సలు విస్మరించకూడదని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదన్నారు. ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్‌సీఓ వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు.
రక్షణ వ్యయం.. టాప్5లో భారత్
ఈసందర్భంగా ప్రస్తుతం కొనసాగుతోన్న సంక్షోభం గురించి కూడా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందన్నారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈక్రమంలో ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలను అనుసరించాలన్నారు.

# ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు: రాజ్‌నాథ్ సింగ్

మొదటిపేజీ తరువాయి
ఈసందర్భంగా గతేడాది జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి గురించి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. ఈ ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందన్నారు. దీని అనంతరం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి.. ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని భారత్ నిరూపించిందన్నారు. ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. ఈసందర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా.. ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్ర దాడులను అస్సలు విస్మరించకూడదని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదన్నారు. ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్‌సీఓ వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు.
ఈసందర్భంగా ప్రస్తుతం కొనసాగుతోన్న సంక్షోభం గురించి కూడా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందన్నారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈక్రమంలో ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలను అనుసరించాలన్నారు.

## నువ్వు 'సింగం' అయితే.. నేను 'పుష్ప':

## ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌కు టీఎంసీ నేత కౌంటర్

మొదటిపేజీ తరువాయి
ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఐపీఎస్ అజయ్ పాల్ శర్మ 2011 బ్యాచ్ అధికారి. ఆయనకు ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా పేరుంది. స్థానికంగా ఆయన్ను పోలీస్ సింగంగా పిలుస్తుంటారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈసీ (జుశ్రీవఙఱశీఅ జశీఎఎఱంంఱశీఅ) నియమించిన 95 మంది ప్రత్యేక పరిశీలకుల్లో ఈయన ఒకరు. దక్షిణ 24 పరగణాలు జిల్లాలో ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక ఓటర్ల నుంచి కొందరు ఓటరు కార్డులు సేకరిస్తున్నారని, ఓటర్లను బెదిరిస్తున్నారని ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. దీంతో ఆయా ప్రాంతాల్లో పర్యటించిన ఐపీఎస్ అజయ్ శర్మ.. ఎవరైనా ఓటర్లను బెదిరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.
డిజిటల్ అరెస్టులపై 'బయోమెట్రిక్' అస్త్రం!
ఈ పరిణామాలపై స్థానిక టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ స్పందిస్తూ.. ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. ఇటీవల ఓ అర్ధరాత్రి సమయంలో ఐపీఎస్ అధికారి తన ఇంటికి వచ్చి హెచ్చరికలు చేశారని అన్నారు. ఒకవేళ ఆయన సింగం (ఐపీఎస్ అజయ్ పాల్ శర్మ) అయితే, తాను పుష్ప అంటూ సినిమా డైలాగ్‌లను విసిరారు. బలగాలను వెంటపెట్టుకొని వచ్చి తన మద్దతుదారులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

# పెట్రోల్, డీజిల్‌ను దారి మళ్లించే బంకులపై కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి
అమరావతి: బంకుల్లో ఇంధన కొరతపై మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష చేపట్టారు. పెట్రోల్, డీజిల్‌ను దారి మళ్లించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. పెట్రోల్ బంకుల్లో స్టాక్ ఉన్నా.. లేదని చెప్పే బంకులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బంకుల్లో రేషన్ పద్ధతిని కొనసాగించాలని ఆదేశించారు. బంకుల మూసివేత తగ్గిందని.. కంపెనీల నుంచి సరఫరా పెరిగిందని మంత్రి తెలిపారు. ఆక్వా, వరి రైతులకు ఇంధన కొరత రాకుండా చూడాలని కోరారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెట్రోల్ బంకులు ఉద్దేశపూర్వకంగా ఇంధనం ఇవ్వడం లేదని టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని.. వాటిపై తక్షణం దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి



తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేయనున్నట్లు సమాచారం. మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు ఈ నెల 13న పూర్తయ్యాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తయింది. మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని ముందు నుంచి చెబుతున్నా... తాజాగా ఈనెల 29న విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో పరీక్షల విభాగం అన్ని ఏర్పాట్లు చేసింది.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -- అవగాహన సదస్సు



**ఎల్కతుర్తి ఏప్రిల్ 28(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ క్లస్టర్ పరిధిలోని సూరారం రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "99 డేస్" కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ శకుంతల, శ్రీమతి గోశిక్ పాల్గొని మాట్లాడుతూ రైతులు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చులు తగ్గించుకోవాలని, నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, నీటిని ఆదా చేసే పద్ధతులను అనుసరించాలని సూచించారు. సూరారం గ్రామానికి చెందిన రైతు బి.లింగయ్య మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. తాను దేశీ ఆవులతో జీవామృతం, ఘన అమృతం తయారు చేసి రెండు ఎకరాల్లో సేంద్రియ వరి సాగు చేస్తున్నానని తెలిపారు. తన వద్ద సేంద్రియ బియ్యం క్వింటాల్‌కు రూ.8000కు అందుబాటులో ఉందని, ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పారు. వర్ధిల్లి అన్నారావు మాట్లాడుతూ వరి కొయ్యను కాల్చకుండా పొలంలోనే కలిపి దున్నితే భూమి పోషకాలు పెరుగుతాయని తెలిపారు. జూపాక శ్రీనివాస్ భూసార పరీక్షల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ ప్రతి క్లస్టర్‌లో భూసార పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే జీలుగా విత్తనాలు అందించాలని, రైతులకు ఆత్మ ప్రోగ్రామ్ ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రైవేట్ విత్తన కంపెనీలు రైతులను మోసం చేస్తున్నాయని, సరైన మద్దతు ధర అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో విత్తన చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంఘం నాయకులు హింగే భాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఏఓ రాజకుమార్ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏఈఓ బాబు వల్లభాపూర్ క్లస్టర్‌లో ఐదుగురు రైతులను ఎంపిక చేసి సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సూరారం సర్పంచ్ భాషబోయిన లీలా కొమురయ్య, మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి సంపత్ రావ్, బి.ఏ కొమురయ్య, చల్లూరి వేణు తదితరులు పాల్గొన్నారు. వల్లభాపూర్ క్లస్టర్‌కు చెందిన దండేపల్లి,వీరనారాయణపూర్, వల్లభాపూర్, సూరారం గ్రామాల నుంచి సుమారు 100 మంది రైతులు హాజరయ్యారు.

# పోలీస్ వ్యవస్థలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలి

- దళారీ వ్యవస్థ నిర్మూలనకు పిలుపు




**ఎల్కతుర్తి, ఏప్రిల్ 28 (జనసముద్రం)**
ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్ట పరిరక్షణ, న్యాయం అమలు బాధ్యత వహించే పోలీస్ శాఖ పూర్తిగా నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా పనిచేయాల్సిన అవసరం ఉందని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో పోలీస్ వ్యవస్థపై రాజకీయ జోక్యం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసుల నమోదు ఆలస్యం, కొన్ని సందర్భాల్లో ఫిర్యాదులను స్వీకరించకపోవడం, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం, ప్రతిపక్షాలు మరియు సామాన్య ప్రజలపై అన్యాయ కేసులు నమోదు చేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని విమర్శించారు. ఇది చట్టం ముందు సమానత్వం అనే రాజ్యాంగ సూత్రానికి విరుద్ధమని అన్నారు. పోలీస్ స్టేషన్ల వద్ద దళారీ వ్యవస్థ పెరగడం కూడా ఒక ప్రధాన సమస్యగా మారిందని తెలిపారు. బాధితులు నేరుగా ఫిర్యాదు నమోదు చేయించుకోలేక మధ్యవర్తులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ దళారీలు డబ్బులు వసూలు చేయడం, అధికారులతో అనధికార సంబంధాలు పెంచుకోవడం ద్వారా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని ఆరోపించారు. దీని ప్రభావం పేదలు, దళితులు, బలహీన వర్గాలపై ఎక్కువగా పడుతోందని చెప్పారు. ఈ పరిస్థితులు కొనసాగితే ప్రజలు న్యాయ వ్యవస్థపై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడే అవకాశముందని పేర్కొన్నారు.

**ప్రధాన డిమాండ్లు:**
పోలీస్ వ్యవస్థపై రాజకీయ జోక్యాన్ని చట్టపరంగా నియంత్రించాలి. పోలీస్ అధికారులకు స్వతంత్ర నిర్ణయాధికారం కల్పించాలి. ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా ఎఫ్ఐఆర్‌గా నమోదు చేసే విధానాన్ని కఠినంగా అమలు చేయాలి. పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు, డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలి. దళారీ వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేయాలి. అవినీతి పోలీస్ సిబ్బంది, మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పేదలు, దళితులు, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంచాలి,ప్రజా ఫిర్యాదు వ్యవస్థను బలోపేతం చేసి పారదర్శకత పెంచాలి,ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని, రాజకీయ ప్రభావం నుంచి పూర్తిగా విముక్తి చేసి నిష్పక్షపాత వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసం దెబ్బతిని, ప్రజా ఉద్యమాలు తీవ్రతరం కావడం అనివార్యమని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి శనిగరం రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి డి హెచ్ పి ఎస్ నిర్మల మనోహర్, బీకేవైయూ జిల్లా కార్యదర్శి కర్ర లక్ష్మణ్, నాయకులు చంద్రమౌళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రచారంలో సమాచార శాఖను తీర్చిదిద్దాలి.



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
హైదరాబాద్, ఏప్రిల్ 28: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే సమాచార పౌర సంబంధాల శాఖ తన ప్రచార శైలిని మరింత ఆధునీకరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం అన్నారు. ఐఅండ్ పీఆర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డిని మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టీఎస్జేయూ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా నారగౌని పురుషోత్తం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమాచార శాఖది కీలక పాత్ర అని నొక్కి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి, ప్రచార విభాగాలను బలోపేతం చేయడం ద్వారా పథకాల లబ్ధిని ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని ఆయన ఆకాంక్షించారు. అనుభవజ్ఞులైన ముకుంద రెడ్డి నేతృత్వంలో శాఖ కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంపై కూడా కమిషనర్ సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ముత్యం ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొని కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు. ఐ అండ్ పిఆర్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన యూనియన్ సంఘాలు.

# నూతనంగా ఎన్నికైన దేవరకొండ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులను శుభాకాంక్షలు



**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 28 దేవరకొండ జిల్లా. నల్గొండ**
దేవరకొండ మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికను పురపాలిక కార్యాలయంలో చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కమీషనర్ పూర్ణ చందర్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం మరియు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో పాల్గొని,నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవరకొండ మున్సిపాలిటీ నాలుగురు కో ఆప్షన్ సభ్యులను అభినందించి, శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ. ఎన్నికైన సభ్యులు దేవరకొండ పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిల్ సభ్యులకు సలహాలు సూచనలు అందజేయాలని కోరారు. కాంగ్రెస్ తరుపున బరిలో నిలిచిన నాలుగురు కోఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా విజయం సాధించడంతో తమ పాలకవర్గానికి మరింత బలం చేకూరిందని తెలిపారు.
ఈ ఎన్నికల్లో 12 మంది కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులతోపాటు ఆరుగురు బీఆర్ఎస్ సభ్యులు, ఒక్కరు ఇండిపెండెంట్, ఒక్కరు బీజేపీ కూడా మద్దతు తెలుపుతూ చేయి ఎత్తి బలపరచడంతో నాలుగు స్థానాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కైవసం చేసుకుంది.

1. జనరల్ (జనరల్) – గార్లపాటి దామోదర్ సన్ /ఆఫ్ శివ లింగం
2. జనరల్ (మహిళా) – నేతాళ్ళ భాగ్యలక్ష్మి వైఫ్ /ఆఫ్. శ్రీనివాసులు
3. మైనారిటీ (జనరల్) – ఎండీ . మైనోద్దిన్ సన్ /ఆఫ్ అమిరోద్దీన్
4. మైనారిటీ (మహిళా) – ఏకుల శిపోరమ్మ వైఫ్ /ఆఫ్. సుదర్శన్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని కో ఆప్షన్ సభ్యులను సూచించారు. దేవరకొండ మున్సిపాలిటీ కో–ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన సభ్యులందరికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మీ అనుభవం, నిబద్ధత దేవరకొండ పట్టణ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఆకాంక్షించారు. దేవరకొండ మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛత, పారదర్శక పాలన కోసం మీరు చిత్తశుద్ధితో కృషి చేస్తారని నమ్ముతున్నాను. దేవరకొండ అభివృద్ధి పథంలో మీరు ముందుకు సాగేందుకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. మనందరం ఐక్యతతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం. మీ భవిష్యత్ కార్యక్రమాలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ ఛైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల్లను నిర్మూలించాలి :డిఎస్పీ శ్రీనివాసరావు






**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 28.దేవరకొండ. జిల్లా. నల్గొండ**
ఈరోజు దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామం వద్ద ఉన్న తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మహిళల హక్కులపై బాల్యవివాహాల నిర్మూలనపై మారకద్రవ్యాలపై సైబర్ క్రైమ్ నేరాలపై. మిషన్ వాత్సల్య పథకం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేయాలని అదేవిధంగా విద్యార్థులు మంచిగా చదువుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ చంద్రకళ గారు మైనంపల్లి సర్పంచ్ రామ్ సింగ్ నాయక్ బాలల హక్కుల రక్షణ కమిటీ సభ్యులు అంజలి. తేజస్విని. మెడికల్ సూపర్ వైజర్ సఫీయా బేగం సూపర్వైజర్లు విజయలక్ష్మి చిట్టెమ్మ ఎపిఎం విజయలక్ష్మి ఏఎన్ఎంలు విజయ. స్వాతి అంగన్వాడీ టీచర్లు కమలమ్మ. బుజ్జి. లచ్చి. ప్రిన్సిపాల్ హరిప్రియ కళాశాల స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# రేణుకా ఎల్లమ్మ ఆలయ ముఖద్వారం ప్రారంభం






- దాతల సేవలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసలు

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 28(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో గౌడ సంఘం విజ్ఞప్తి మేరకు దాతలు లోకిని సూరయ్య, డాక్టర్ సంపత్, రాజు వారు తమ తండ్రి కీర్తిశేషులు లోకిని పెద్ద ముత్తయ్య జ్ఞాపకార్థం నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయ ముఖద్వారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మంగళవారం ఉదయం ముఖద్వారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయం ప్రాంతీయ భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సమాజానికి మంచి సంకేతమని పేర్కొన్నారు. లోకిని పెద్ద ముత్తయ్య గారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ఈ ముఖద్వారాన్ని నిర్మించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి ప్రజల్లో ఐక్యత, సామాజిక బంధాలను బలోపేతం చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ తరహా సేవా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి .
# అశ్వాపురంలో ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పణ.



తెలంగాణలో ఉన్న దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని అశ్వాపురం ఎమ్మార్వో కు దరఖాస్తు ఇస్తున్న పాస్టర్ సంఘం..

- రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై క్రైస్తవ సంఘాల ఆందోళన.
- మత స్వేచ్ఛ తో పాటు సమాన హక్కులు కల్పించాలని విజ్ఞప్తి.

**అశ్వాపురం మండలం ఏప్రిల్ 28:**
జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:
తెలంగాణ రాష్ట్రంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ అశ్వాపురం మండల క్రైస్తవ పాస్టర్స్ ఆధ్వర్యంలో సోమవారం మండల ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అశ్వాపురం మండలంలో క్రైస్తవ పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల ఫెలోషిప్ ప్రెసిడెంట్ వై. డేవిడ్, వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ బి. ఇస్సాక్, సెక్రటరీ పాస్టర్ ఎన్. కృపాకర్, ట్రెజరర్ పాస్టర్ పి. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాస్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, మత స్వేచ్ఛ కల్పించిందని పేర్కొన్నారు. క్రైస్తవ మతాన్ని అనుసరించిన దళితులు సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకే చెందుతారని, వారికి కూడా ఎస్సీ హోదా ఇవ్వడం ద్వారా న్యాయం చేయాలని కోరారు. అలాగే, దేశం సెక్యులర్ వ్యవస్థలో నడుస్తున్న నేపథ్యంలో మత ప్రాతిపదికన వివక్ష ఉండకూడదని, దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించాలని ఎమ్మార్వోకు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలిరాజ్యాంగ హక్కులను సమానంగా అమలు చేయాలిమత స్వేచ్ఛతో పాటు సామాజిక న్యాయం కల్పించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ అశ్వాపురం ఎమ్మార్వోకు క్రైస్తవులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందించారు..

# హుస్నాబాద్‌లో బీజేపీ నియోజకవర్గ స్థాయి శిక్షణ శిబిరాలు ప్రారంభం



**ఎల్కతుర్తి ఏప్రిల్ 28(జనసముద్రం)**
హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కొత్తకొండ గ్రామంలో ఉన్న బి ఆర్ కే ఫంక్షన్ హాల్‌లో "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ – 2026" పేరుతో రెండు రోజుల శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కార్యక్రమంలో సిద్దిపేట బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వందేమాతరం గీతాలాపనతో శిబిరాన్ని ప్రారంభించారు. "అంత్యోదయ ద్వారా సంతృప్తత – కేంద్ర ప్రభుత్వ పథకాలు" అనే అంశంపై ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిని బూత్ స్థాయిలో ప్రతి ఇంటికి చేరవేసి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సెషన్‌లో కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొని పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు, కార్యకర్తల విధివిధానాలపై వివరించారు. రెండో రోజు కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి వక్తలు వివిధ అంశాలపై ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రావు అమరేందర్ రెడ్డి, ముగా జయశ్రీ పాల్గొన్నారు. రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ స్థాయి నాయకులతో పాటు మండల అధ్యక్షులు, బూత్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మొదటి రోజు శిక్షణ తరగతులు జాతీయ గీతాలాపనతో ముగిశాయి.

# ఓటర్ సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి: సనత్ నగర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





**సికింద్రాబాద్ జనసముద్రం :**
మే 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఓటర్ సర్వే ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంపై సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కీలక సమీక్ష నిర్వహించారు. వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు పలు కీలక సూచనలు చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా సరిచూసుకోవాలి అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక చొరవ చూపాలి అన్నారు. ఓటరు జాబితాలో తప్పులు దొర్లకుండా, అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత నాయకులపై ఉంది అన్నారు. ఓటర్ సర్వేను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైంది. ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుండి మిస్ కాకుండా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

# ఎండాకాలం నీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం

## సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు



**వెల్దండ,ఏప్రిల్,29(జనసముద్రం న్యూస్)**
మండల పరిధిలోని చేర్యూర్ గ్రామంలో వాటర్ ట్యాంక్ వద్ద మెయిన్ గేట్ వాల్ మంగళవారం ఉదయం పాడై నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది, ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి నూతన గేటు వాల్లను తెప్పించి సాయంత్రంలోపే బిగించారు, అనంతరం సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు మాట్లాడుతూ ఎండాకాలంలో నీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు,వార్డు మెంబర్ పురుగుల లాలయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు గౌరీ శంకర్,శశిధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ ఇన్స్పెక్టర్ నుంచి డాక్టర్ వరకు... ప్రేరణగా రమేష్ ప్రయాణం..

- రెవెన్యూ ఉద్యోగి ఆప్కా రమేష్‌కు అరుదైన గౌరవం
- విధుల్లోనే పిహెచ్‌డీ సాధించి ఆదర్శంగా నిలిచిన రమేష్
- గిరిజన భూములపై పరిశోధనతో డాక్టరేట్ -- పినపాకలో హర్షం.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
పినపాక మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఆప్కా రమేష్ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఉన్నత విద్యపై ఆసక్తి కనబరిచిన ఆయన పిహెచ్‌డీ పట్టా సాధించడం విశేషంగా నిలిచింది. 2018లో ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డీ కోర్సులో ప్రవేశం పొందిన రమేష్, దీర్ఘకాల పరిశోధన అనంతరం 2026 ఏప్రిల్ 10న డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సీనియర్ ప్రొఫెసర్ జాడి ముసలయ్య (మురళీధర్) పర్యవేక్షణలో ఆయన తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు.

**గిరిజన సమస్యలపై పరిశోధన:**
భద్రాచలం ఐటిడిఏ పరిధిలో గిరిజన భూముల పరాయికరణ, ఐదవ షెడ్యూల్ అంశంపై ఆయన చేసిన పరిశోధన ప్రాముఖ్యతను సంతరించుకుంది.



గిరిజన సమాజానికి చెందిన వ్యక్తిగా ఈ అంశంపై లోతైన అధ్యయనం చేసి పిహెచ్‌డీ సాధించడం ప్రత్యేకతగా భావిస్తున్నారు.
సాధారణ కుటుంబం నుంచి అసాధారణ విజయానికి రైతు కుటుంబంలో జన్మించిన రమేష్ తన విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో పూర్తి చేశారు. ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు, చదువు అన్నింటినీ సమన్వయం చేస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగి ఈ విజయాన్ని అందుకున్నారు.

**అభినందనలు వెల్లువ:**
ఆయన విజయంపై కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. కార్యాలయంలో సహచరులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పినపాక మండల ప్రజలు కూడా రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

**యువతకు ప్రేరణగా నిలిచిన రమేష్:**



ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు కొనసాగించడం ద్వారా రమేష్ యువతకు ఆదర్శంగా నిలిచారు. ఉన్నత విద్య సాధనకు వయస్సు అడ్డంకి కాదని ఆయన నిరూపించారు. పట్టుదల, కృషి ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమని ఆయన జీవితం స్పష్టం చేస్తోంది.

**కుటుంబం, గురువుల సహకారం కీలకం;**
పరిశోధన పూర్తి చేయడంలో ప్రొఫెసర్ కృష్ణకుమారి మార్గదర్శకత్వం, అలాగే ఆయన సతీమణి ప్రశాంతి సహా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కీలక పాత్ర పోషించిందని రమేష్ పేర్కొన్నారు.

**జిల్లాకు గర్వకారణం;**
ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డీ పట్టా పొందిన రమేష్ విజయంతో జిల్లాలో గర్వభావం నెలకొంది. గిరిజన యువతలో కొత్త ఉత్సాహం రేకెత్తింది. ఆయన సాధించిన ఈ విజయం పలువురికి మార్గదర్శకంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఎల్కతుర్తి బిఆర్ఎస్‌కు షాక్... 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

- డబ్ల్యూ ఎం సి చైర్మన్ సుకినే సంతాజి ఆధ్వర్యంలో



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 28(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన సుమారు 30 బిఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి ఆధ్వర్యంలో ఈ చేరికలు మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తగా పార్టీలో చేరిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నాయని అన్నారు. ముఖ్యంగా పేదల గృహ అవసరాల కోసం చేపట్టిన "ఇందిరమ్మ ఇల్లు" పథకం, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజల అభ్యున్నతికి పనిచేస్తోందని, అందుకే ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. చింతలపల్లి గ్రామానికి చెందిన కొత్తగా చేరిన కుటుంబాలు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడే పార్టీగా తమకు నమ్మకం కలిగిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు నేరుగా తమకు లబ్ధి చేకూరే విధంగా అమలు అవుతున్నాయని, గతంలో ఎదుర్కొన్న సమస్యలకు సరైన పరిష్కారం దొరకలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆశాజనకంగా ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి చేరికలు వరుసగా కొనసాగుతుండటంతో ఎల్కతుర్తి మండలంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ పరిణామాలు మరింత ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్యపై ఏఐడబ్ల్యూజేయు, టిజేఎస్ఎస్ నేతల తీవ్ర దిగ్భ్రాంతి





- జర్నలిస్టుల భద్రత ఎక్కడ? - వీ.కోట ఘటనపై అనంచిన్ని వెంకటేశ్వరరావు నిరసన
- విలేకరి జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలి: జర్నలిస్ట్ సంఘాల డిమాండ్

**హైదరాబాద్ జనసముద్రం న్యూస్ :**
చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం, వీ.కోట మండల ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యకు గురికావడం పట్ల జర్నలిస్ట్ సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఏఐడబ్ల్యూజేయు జాతీయ అధ్యక్షుడు కె. కోటేశ్వరరావు, టిజేఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు విడివిడిగా ప్రకటనలు విడుదల చేస్తూ తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శాంతియుతంగా ఉండే వీ.కోట నడిబొడ్డున ఒక పత్రికా విలేకరిని ఇంత దారుణంగా హతమార్చడం అత్యంత శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎత్తిచూపే జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని వారు పేర్కొన్నారు. ఈ హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. నిందితులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించకుండా, బాధితుడి కుటుంబానికి ఏపీ ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు. మృతుడు జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించే వరకు తాము విశ్రమించబోమని వారు స్పష్టం చేశారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట,

- ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం,
- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 28, 2026:**
ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 4 కోట్ల 40 లక్షల రూపాయలతో గెర్రెగూడెం నుండి నర్సింగాపూర్ మీదుగా కాజిపల్లి వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు కాంట్రాక్టర్ ద్వారా ఇండ్లు నిర్మించేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ



ఇండ్ల నిర్మాణ పనులను సంబంధించి బిల్లులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా డి ఎం ఎస్ టి, సి ఎస్ ఆర్, సి ఆర్ ఆర్ నిధుల ద్వారా గోత్రాల వాడకు 1 కోటి 60 లక్షల రూపాయలు, దాంపూర్ గ్రామానికి 38 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. నీటి సమస్యను పరిష్కరించేందుకు బోర్ వెల్స్ మంజూరు చేసి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నర్సింగాపూర్ గ్రామంలో 19 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగిందని, అర్హులైన లబ్ధిదారులకు మరిన్ని మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హత గల నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భీమారం మండలంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ఈ క్రమంలో రహదారుల నిర్మాణానికి సంబంధించి తెలిపారు. మండలంలో చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వసతి గృహం, అదనపు తరగతి గదులు, గ్రంథాలయాల ఏర్పాటుతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాలలో చేపట్టిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యుత్ కనెక్షన్ మంజూరులో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దాంపూర్ గ్రామంలో 15 ఇండ్లు పూర్తి చేయబడ్డాయని, 38 ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉండగా 72 ఇండ్ల పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమీపంలోని ఇసుక రీచ్ నుండి ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేషన్ కార్డులు అర్హత గలవారికి అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు బెజ్జంకి నరేష్ జన్మదిన వేడుకలు

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 28(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పత్రికా రిపోర్టర్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు బెజ్జంకి నరేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వల్లభపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ శివాలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో నరేష్ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, విజయాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా తోటి పత్రికా మిత్రులు నరేష్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఇలాంటి సంతోషకరమైన జన్మదినాలను ఆరోగ్యంతో, ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జర్నలిజం రంగంలో ఆయన మరింత ప్రతిష్ఠత సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ తరఫున అధ్యక్షులు సాతూరి, చంద్రమొగిళి పాల్గొన్నారు. అలాగే ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షులు చిర్ర ఉదయచందర్, రామోజు సతీష్ చారి, ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి సదానిరంజన్, కోశాధికారి కందుకూరి మహేశ్వరాచారి, కార్యదర్శులు కొలిపాక సీనివాస్, జూపాక సీనివాస్, ప్రచార కార్యదర్శి నల్ల రాజిరెడ్డి హాజరయ్యారు. అదనంగా కార్యవర్గ సభ్యులు బొంకూరి వంశీ, కర్రె తిరుపతి, ఎర్రోళ్ళ రాజబాబు, అడ్డూరి అనిల్, అంబాల



ప్రవీన్, ఎర్రోళ్ళ సతీష్, చిలుముల ప్రమోద్, కంచెర్ల సదానందం, అడ్డూరి శ్రీకాంత్, సుద్దాల జయప్రసాద్ తదితరులు పాల్గొని నరేష్ కి అభినందనలు తెలియజేశారు. ఈ వేడుకలు స్నేహపూర్వక వాతావరణంలో, ఉత్సాహభరితంగా సాగి, ప్రెస్ క్లబ్ సభ్యుల ఐక్యతను ప్రతిబింబించాయి.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

- తాగునీటి సరఫరా మెరుగ్గా ఉండాలి..
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి..
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..

**ఎల్కతుర్తి ఏప్రిల్ 28(జనసముద్రం)**
ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరైన అవగాహన కల్పించాలని, కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పర్యవేక్షిస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించేలా



చూడాలని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బావులను అద్దెకు తీసుకొని నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇసుక కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జూన్ 2 నాటికి అధిక సంఖ్యలో గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని, డ్రాప్‌అవుట్స్ లేకుండా చూడాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని పేర్కొన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కల నాటేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, దీని ద్వారా లభించే లాభాలను వివరించాలని ఉద్యాన శాఖ అధికారులకు మంత్రి



తెలిపారు.
పెండింగ్‌లో ఉన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన చోట చెక్‌డ్యామ్‌లు, ఫీడర్ చానళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ.. ఎల్కతుర్తి మండలంలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, ఆర్డీఓ రాథోడ్ రమేష్, జడ్పీ సీఈవో శేషాద్రి, డీఆర్‌డీఓ మేన శ్రీను, డీపీఓ లక్ష్మీ రమాకాంత్, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజీద్ అలీ, ఏడీఏ ఆదిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 28, 2026:**
ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, భోజనశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు ఎంపిక చేసి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లకు నిర్మించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలంలోని రేగులగూడ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, పరిసరాలు, మెనూ అమలు సమస్యలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోరబండ సైడ్-3లో కల్వర్టు పనులను పరిశీలించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ +నవీజ అధికారులతో కలిసి బోరబండ సైడ్-3లోని అల్లాపూర్ రోడ్డులో నాలా కల్వర్ట్ మరమ్మతుల పనులను పరిశీలించారు..పనుల పురోగతిని సమీక్షిస్తూ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని, వర్షాకాలంలో నీటి నిల్వలు, కాలుష్య సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు..ఈ కార్యక్రమం లో +నవీజ అధికారులతో పాటు..స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు.. జగదీష్ .అశోక్ కుమార్ .ప్రసన్న ..శ్రీను శంకర్ తదితరులు.. పాల్గొన్నారు..

# ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేద్దాం....

**●ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**




రాష్ట్ర భవిష్యత్తును ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో అద్భుతం జరగబోతోందని, అందరి సహకారం ఉంటేనే ఈ మహానగర ఆవిష్కరణ సాధ్యమవుతుందని ఆయన ఆకాంక్షించారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సుదీర్ఘంగా వివరించారు. సింగపూర్, టోక్యో, న్యూయార్క్ వంటి అంతర్జాతీయ నగరాలకు దీటుగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఇందుకోసం వచ్చే జూన్ 2వ తేదీలోగా 'ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్' కార్యాలయాన్ని ఇక్కడే ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇకపై ఈ కార్యాలయం నుంచే తానే స్వయంగా సమీక్షలు నిర్వహిస్తూ, ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆహ్వానిస్తానని స్పష్టం చేశారు.

అభివృద్ధి పనుల వల్ల తమ గ్రామాలు వెనుకబడిపోతాయన్న ఆందోళన అవసరం లేదని, తమ ప్రాంతాలను కూడా ఫ్యూచర్ సిటీలో కలపాలని కోరుతూ ఇప్పటికే పలువురు తనను కలిశారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. స్థానిక నాయకులు ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ప్రజల కోరిక మేరకు తీర్మానాలు చేయిస్తే, ఆ ప్రాంతాలను కూడా కమిషనరేట్ పరిధిలోకి తీసుకొచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గతంలో 160.5 కిలోమీటర్ల మేర ఔటర్ రింగు రోడ్డు నిర్మిస్తున్నప్పుడు అది సాధ్యం కాదని చాలామంది విమర్శించారని, కానీ నేడు దేశంలో ఏ నగరానికీ లేని విధంగా హైదరాబాద్ కు ఆ హారం సమకూరిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఫ్యూచర్ సిటీని అద్భుతమైన నగరంగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

అభివృద్ధి క్రమంలో భూములు కోల్పోతున్న రైతుల పట్ల ప్రభుత్వం అత్యంత మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. నష్టపోతున్న ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని భరోసా ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, పేదల పట్ల అధికారులు కఠినంగా కాకుండా మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రానికి మంజూరైన మూడు బుల్లెట్ రైలు ప్రాజెక్టులతో రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని, బెంగళూరు–హైదరాబాద్, శంషాబాద్–పూణె, శంషాబాద్–అమరావతి–చెన్నై మార్గాలు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి మరింత ఊతాన్నిస్తాయని వివరించారు.

అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే శక్తులపై ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేవతలు యజ్ఞాలు చేస్తుంటే రాక్షసుల కులగురువు శుక్రాచార్యుడు మారీచ సుబాహులను పంపి ఎలాగైతే భగ్నం చేసేవారో, ఇప్పుడు రాష్ట్రంలో కూడా ఫామ్ హౌస్ లో ఉన్న ఓ శుక్రాచార్యుడు తన శిష్యులను పంపి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని పరోక్షంగా విమర్శించారు. అలాంటి వారి విమర్శలను తాము సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదని, వారు ఏడుస్తూనే ఉంటారని, తాము అభివృద్ధి పనులతో ముందుకు వెళ్తూనే ఉంటామని ధ్వజమెత్తారు. చివరగా, అడవుల్లో ఉన్న మావోయిస్టులకు పిలుపునిస్తూ.. ఇప్పటికైనా జనజీవన స్రవంతిలో కలవాలని, వారి ఆరోగ్యం మరియు భవిష్యత్తుకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... భవిష్యత్తులో ఫ్యూచర్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీగా గుర్తింపు పొందేందుకు శాంతి భద్రతలు సమర్థంగా అమలు చేయాల్సి ఉందన్నారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేందుకు ఆ ప్రాంతం శాంతిభద్రతలు కీలకమని, తెలంగాణ పోలీసుల విశ్వసనీయత వల్ల మంచి ఫలితాలు వచ్చాయన్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ఈగల్ వ్యవస్థను ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి శివధర్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ శంకుస్థాపన చేయడంతో పాటు మల్కాజిగిరి కమిషనరేట్ నూతన భవనం , ఇబ్రహీంపట్నం ప్రాంతంలోని ఆక్టోపస్ పరిపాలన భవనం, కుత్బుల్లాపూర్ డిసిపి భవనాన్ని వర్చువల్ గా ప్రారంభించడంతోపాటు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వర్చువల్గా శంకుస్థాపన చేశారన్నారు. అదేవిధంగా, విప్లవ నాయకులు మావోయిస్టులకు కంచుకోటగా కర్రెగుట్టే ప్రాంతం ప్రకృతి సంపదకు నిలయమని ఆ ప్రాంతంలో విప్లవాత్మకమైన మార్పులు చేయాలని సంకల్పంతో గిరి దర్శక్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామన్నారు. గిరిజనులు టూరిస్ట్ గైడ్ గా శిక్షణ ఇస్తూ వారిని తీర్చిదిద్దాలని ఉద్దేశంతో గిరి దర్శక్ పేరిట నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామన్నారు. ఎస్ఐబి ఐ జి పి బి సుమతి మాట్లాడుతూ.. గతంలో మావోయిస్టులకు దారి చూపిన గిరిజన పుత్రులు ప్రస్తుతం టూరిజం గైడ్లుగా పర్యాటకులకు దారి చూపుతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టులు గత రెండు సంవత్సరాల కాలంలో 818 మంది లొంగిపోయారని గుర్తు చేశారు. లొంగిపోయిన వారికి పునరావసంకల్పించే రాష్ట్రాల్లో దేశ వ్యాప్తంగా తెలంగాణ ముందుంది అన్నారు. లొంగిపోయిన వారిలోని ఆదివాసీలను సమగ్ర పర్యాటక అభివృద్ధి ప్రణాళిక పేరిట పోలీస్ శాఖ తో పాటు అటవీశాఖ, పర్యాటకశాఖ సంయుక్తంగా ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చెందిన 20 మందికి గిరి దర్శక పేరిట నియామకాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, మల్ రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పోలీస్ కమిషనర్లు సుధీర్ బాబు, డాక్టర్ ఎం రమేష్, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గింజ కటింగ్ లేకుండా కొనుగోలు జరిపే నియోజకవర్గం పెద్దపల్లి...

- **●అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...**
- **●రైతు సమస్యలపై రాజీ పడే ప్రసక్తి లేదు...**
- **●ప్రతి గింజ కొనుగోలు చేస్తాం...**
- **●కొనుగోలు జరిపిన వెంటనే ఖాతాలోకి డబ్బులు జమ...**
- **●పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి, రాగినేడు,కూరమపల్లి, అందుగులపల్లి, దేవునిపల్లి, రంగాపూర్, గౌరెడ్డిపేట,ముత్తారం, హన్మంతునిపేట, చీకురాయి మరియు సుల్తానాబాద్ మండలం, కట్నపల్లి గ్రామాల్లో మంగళవారం రోజున సింగిల్ విండో ఛ నాజూా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి మండలం,రంగాపూర్ గ్రామంలో 30 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేయడం జరిగింది...

**ఈ సందర్భంగా మాట్లాడుతూ...**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల నుండి కటింగుల పేరిట కొనుగోలు సెంటర్లలో ధాన్యంను నిలువు దోపిడి చేశారని అన్నారు. ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చెమటగా మార్చి రైతులు పండించిన పంటలను కటింగుల పేరిట బిఆర్ఎస్ పెద్దలు దోచుకు తిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల విషయంలో తాను ఏనాడు రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతులకు కూడా సంపూర్ణ మైన నమ్మకం విశ్వాసం తనపై ఉందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క రైతు కూడా తనను రైతుబిడ్డగా చూడటం సంతోషంగా ఉందన్నారు. రైతుల విశ్వాసం పూర్తిగా చూరగొనడం తన అదృష్టమన్నారు. అయితే రైతు సమస్యలను పరిష్కరించడంలో తన కష్టాన్ని కూడా గుర్తించాలని ఆయన ప్రజలను కోరారు. కొనుగోళ్ల విషయంలో రైస్ మిల్లర్ నుండి ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సన్న వడ్లకు బోనస్ అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే, రైతు భరోసా విషయంలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన కోరారు. విడతల వారిగా రైతు భరోసా ను ప్రభుత్వం విడుదల చేస్తోందని చెప్పారు. అలాగే సెంటర్లలో కొనుగోలు పూర్తయిన వెంటనే ఒకటి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో గతంలో పోలిస్తే బిఆర్ఎస్ హయాంలో రోజుల తరబడి డబ్బుల కోసం రైతులు పడిగాపులు కాశారని అన్నారు. రైతులు తరచూ వరి పంట కాకుండా పంటల మార్పిడి పై శ్రద్ధ చూపాలని కోరారు. సేంద్రియ ఎరువులను వాడితే భూసారం పెరుగుతుందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అలుపెరుగని కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంటింటికి ఇసుకను సులభతరం చేసిన ఘనత కూడా తమదేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు అహోరాత్రులు కష్టపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, సింగల్ విండో అధికారులు నూగిల్ల మల్లయ్య, కూర మల్ల రెడ్డి,అరె సంతోష్,కట్కూరి సుధాకర్ రెడ్డి,బండారు రామూర్తి,గుజ్జుల కుమార్, గంట రమేష్,,సందవేనా రాజేందర్,అర్కూటీ సంతోష్, ప్రమేష్, విజయ్,ఆయా గ్రామలా సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు,నాయకులు విజయ్, కుమార్, రాయాలింగు, అంజయ్య సంతోష్, అభిలాష్, కుమార్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి.

- **●సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుందరెడ్డికి ఫెడరేషన్ విజ్ఞప్తి**
- **●ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులపై చొరవచూపాలని వినతి**

రాష్ట్రంలోని వేలాది మంది జర్నలిస్టులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను వేగంగా పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మంగళవారం హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ సమాచార భవన్లో స్పెషల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి ని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.బసవపున్నయ్య నేతృత్వంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, గుడిగ రఘు, కార్యదర్శులు బి జగదీశ్వర్, గండ్ర నవీన్ కలిశారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. గత 40 ఏండ్లుగా తెలంగాణలో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై స్పెషల్ కమిషనర్ ముకుందరెడ్డి కి అవగాహన ఉన్నదనీ, ఇండ్లస్థలాలు పరిష్కరించే విషయంలో చొరవచూపాలని ముకుంద్ రెడ్డి కి సూచించారు. అక్రెడిటేషన్ల విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్టులు ఆందోళనతో ఉన్నారనీ, ప్రింటింగ్ కేంద్రాలతోపాటు జిల్లా కేంద్రాల్లో అవసరమైన మేర అక్రిడిటేషన్ కార్డులను జారీచేయాలని కోరారు. హెల్త్ కార్డులను ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా ఇవ్వాలనీ, జర్నలిస్టుల తరపున కంట్రిబ్యూషన్ ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట రవాణా సౌకర్యం కల్పించాలనీ, పనిచేసే ప్రదేశాల్లో లైంగిక నిరోధక కమిటీలు వేయాలని కోరారు. రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర కార్మిక చట్టాలను రద్దుచేసిన నేపథ్యంలో వేజ్ బోర్డు పరిస్థితి అగమ్యగోచరంగా మారిందనీ, ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకమైందన్నారు. జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో మహారాష్ట్ర, ఢిల్లీ, పంజాబ్ తరహాలో తెలంగాణాలో కూడా ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని సూచించారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు సరిపోవనీ, నిధులు పెంచి ఎక్కువ మంది జర్నలిస్టులకు ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని మీడియాలో నెలకొన్న పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ వేయాలని ప్రత్యేక కమిషనర్ కు ఫెడరేషన్ బృందం సూచించింది.

## ఇటీవల కేటీఆర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాజీ సీఎం కేసీఆర్ నివాసానికి ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేసిన అంశాన్ని ప్రస్తావిస్తూ నగరంలో నీటి కొరత ఉందని పేర్కొనడం జరిగింది.

రిజాయిండర్

**జలమండలి వివరణ:**



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నివాసానికి (కన్స్యూమర్ నెం: 612178979) సాధారణంగా షెడ్యూల్ ప్రకారం నీటి సరఫరా కొనసాగుతోంది. ప్రస్తుతం మీటర్ మరమ్మత్తులో ఉన్నది. ఈ కాలనీలో ఒక రోజు విడిచి ఒక రోజు నీరు ఇస్తున్నారు.ఈ నివాసంలో సమావేశాలు లేదా రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు అవసరాన్ని బట్టి ట్యాంకర్ ద్వారా అదనపు ట్యాంకర్ కోసం కేసీఆర్ పర్సనల్ పీఏ అభ్యర్థన మేరకు జలమండలి అదనపు ట్యాంకర్ తో నీరు సరఫరా చేస్తున్నది. గత ఐదు సంవత్సరాలుగా అవసరానికి తగ్గట్టుగా అభ్యర్థన మేరకు జలమండలి ట్యాంకర్ లను సరఫరా చేస్తోంది.తేదీ 24-04-2026 న స్టడీ సర్కిల్ వద్ద పైప్‌లైన్ చోక్ కారణంగా తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. అదే రోజు సమస్యను పరిష్కరించి సరఫరా పునరుద్ధరించినట్టు స్థానిక చీఫ్ జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బొరబండ సైడ్-3లో కల్వర్టు పనులను పరిశీలించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ +ఎవీజ అధికారులతో కలిసి బోరబండ సైడ్–3లోని అల్లాపూర్ రోడ్డులో నాలా కల్వర్ట్ మరమ్మతుల పనులను పరిశీలించారు..

పనుల పురోగతిని సమీక్షిస్తూ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు..

ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని, వర్షాకాలంలో నీటి నిల్వలు, కాలుష్య సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు..ఈ కార్యక్రమం లో +ఎవీజ అధికారులతో పాటు..స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు.. జగదీష్ .అశోక్ కుమార్ .ప్రసన్న ..శ్రీను శంకర్ తదితరులు.. పాల్గొన్నారు..

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా టీజీజెన్కోకు ఐఎస్ఓ సర్టిఫికేషన్ అందజేత

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ (౧++జుచీజూ) తన నాణ్యత, సామర్థ్యం, నిరంతర మెరుగుదల పట్ల చూపుతున్న కట్టుబాటుకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. సంస్థ ప్రతిష్టాత్మకమైన ×ూూ 9001:2015 (క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టమ్) సర్టిఫికేషన్‌ను సాధించింది. ఈ సర్టిఫికేషన్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ అందుకున్నారు. ఒక స్వతంత్ర ఐఎస్ఓ ధృవీకరణ సంస్థ నిర్వహించిన సమగ్ర ఆడిట్ అనంతరం ఈ గౌరవం దక్కింది. ఈ తనిఖీల్లో భాగంగా ఆడిట్ బృందం టీజీజెన్కోలోని అన్ని విభాగాలు, కార్యకలాప విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ప్రధానంగా ఐఎస్ఓ పత్రాల అనుసరణ, విభాగాల వారీ పనితీరు, కార్యకలాపాల ప్రభావిత్వం, సంస్థ లక్ష్యాల సాధన మరియు నాణ్యత నిర్వహణ వ్యవస్థల అమలును బృందం లోతుగా మూల్యాంకనం చేసింది. ప్రతి విభాగం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉత్తమ పద్ధతులను పాటిస్తోందని నిర్ధారించిన అనంతరం, ఈ సర్టిఫికేషన్ మంజూరుకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, టీజీజెన్కో యొక్క ఉన్నత నాణ్యత సేవలకు మరియు బలమైన నిర్వహణ వ్యవస్థలకు ఈ గుర్తింపు ఒక నిదర్శనమని కొనియాడారు. ఈ అంతర్జాతీయ ధృవీకరణ సంస్థ కార్యకలాపాల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడమే కాకుండా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా బాధ్యతను పెంచుతుందని అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ చైర్మన్ అన్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐ ఎస్ ఓ ప్రతినిధి
శివయ్య లు పాల్గొన్నారు

## నకిలీ నంబర్ ప్లేట్ వాడుతున్న వ్యక్తిని గుర్తించి క్రిమినల్ కేసు నమోదు చేసిన ఖైరతాబాద్ పోలీసులు

హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీసులు నకిలీ నంబర్ ప్లేట్ వాడుతున్న ఒక నిందితుడిని గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగా ఖైరతాబాద్ పోలీసులు నిందితుడైన డి. రాబర్ట్ శామ్యూల్ (తండ్రి: రాబర్ట్ విలియం, వయస్సు: 41 సం।।, వృత్తి: డ్రైవర్, నివాసం: ఆనంద్ నగర్ కాలనీ, ఖైరతాబాద్) పై క్రిమినల్ కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.కేసు వివరాలు: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి పరిధిలోని బౌరంపేటకు చెందిన టి. శ్రీకాంత్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం (ూ08ూ7658 – ఎవతీశీ ఐవర్‌ఆఅఆ) పై అక్రమంగా ట్రాఫిక్ చలాన్లు వస్తున్నాయని, దీనివల్ల తాను ఆర్థికంగా నష్టపోతున్నానని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై క్షుణ్ణంగా విచారణ జరపగా, నిందితుడు రాబర్ట్ శామ్యూల్ తన వద్ద ఉన్న హీరో డెస్టినీ వాహనానికి, శ్రీకాంత్ వాహన నంబర్ అయిన ూ08ూ7658 ను నకిలీ ప్లేట్‌గా ఉపయోగిస్తున్నట్లు తేలింది. ప్రభుత్వ అధికారులను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను తప్పుదారి పట్టించి, చలాన్ల నుండి తప్పించుకోవాలనే ఉద్దేశంతో నిందితుడు ఈ పనికి పాల్పడినట్లు నిర్ధారణ అయింది.చట్టపరమైన చర్యలు: నిందితుడిపై ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో దీచీూ సెక్షన్ 318(4) మరియు వీ.ఎ చట్టం సెక్షన్ 192 కింద ఫీ×= నం. 118/2026 తో కేసు నమోదైంది. నిందితుడికి దీచీూ సెక్షన్ 35(3) (గతంలోని జతీూ.జ సెక్షన్ 41) కింద నోటీసు జారీ చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ కేసు తదుపరి దర్యాప్తులో ఉంది. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ మరియు ఖైరతాబాద్ పోలీసులు సమన్వయంతో ఈ కేసును ఛేదించారు.హెచ్చరిక: నకిలీ, వేరొకరిని పోలిన లేదా ట్యాంపరింగ్ చేసిన నంబర్ ప్లేట్లను ఉపయోగించడం భారతీయ న్యాయ సంహిత (దీచీూ) మరియు మోటార్ వాహనాల చట్టం ప్రకారం తీవ్రమైన నేరమని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ప్రజలను హెచ్చరిస్తోంది. ఇటువంటి ఉల్లంఘనలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయి. నకిలీ నంబర్ ప్లేట్లను గుర్తించడానికి మరియు వాహనాల కదలికలను ట్రాక్ చేయడానికి నగరం అంతటా అత్యాధునిక జజుం సర్వైలెన్స్ మరియు ూచీూ= (ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్) కెమెరాలు అందుబాటులో ఉన్నాయని పోలీసులు తెలిపారు.ఫిర్యాదు చేయండి: మీ వాహన నంబర్ ప్లేట్ దుర్వినియోగం అవుతున్నట్లు అనుమానం ఉంటే వెంటనే ఈ క్రింది మార్గాల ద్వారా నివేదించగలరు:

వెబ్‌సైట్: https://echallan.tspolice.gov.in

ఈమెయిల్: echallanhelpdesk.hyd@gmail.com

వాట్సాప్ నంబర్: 8712661690

## డిజిపి బి.శివధర్ రెడ్డి జన్మదిన వేడుకలు





రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి 60వ జన్మదిన వేడుకలు మంగళవారం హైదరాబాద్‌లోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగాయి. డిజిపి జన్మదినం పురస్కరించుకుని పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది డిజిపి కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో భాగంగా 'అర్రైవ్ అలైవ్' ముఖచిత్రంతో ప్రత్యేకంగా రూపొందించిన కేకును డిజిపి కట్ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల విభాగం డీజీపీ మహేష్ ఎం. భగవత్, టీఎస్ఎల్‌పీఆర్‌బీ చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు, ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, సీఐడీ డీజీపీ చారు సిన్హా, ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు, ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పలువురు ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.డిజిపికి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. డిజిపి బి శివధర్ రెడ్డి ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపి బి.శివధర్ రెడ్డి మొక్కలను నాటారు.

# సారథులూ.. ఏంటా నిర్ణయాలు..

ప్రత్యర్థులను బుట్టలో వేయాలంటే అద్భుత వ్యూహాలు పన్నాల్సిందే. ఒక్కోసారి ఫలితం అనుకూలంగా రాకపోవచ్చు. కానీ, ప్రణాళికలే బాగోలేకపోతే.. బూమరాంగ్ అయి బోల్తా పడితే.. ఇప్పుడు ఐపీఎల్ 2026 సీజన్‌లో కొన్ని జట్ల పరిస్థితి ఇలానే ఉంది మరి. తాజాగా దిల్లీ ఘోర ఓటమి నేపథ్యంలో.. అనవసర ప్రయోగాలకు పోయి పరువు పోగొట్టుకున్న ఆ టీమ్స్‌పై ఓ లుక్కేద్దాం.

## ఎందుకీ ఆపసోపాలు?

### కుర్రాడితో ఓపెనింగ్‌నా..?

ఈ సీజన్‌లో అత్యంత బలమైన బౌలింగ్ యూనిట్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకటి. ఆ జట్టు పేసర్లు భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ దెబ్బకు టాప్ బ్యాటర్లే కుదేలై ఇబ్బందిపడ్డారు. అలాంటి వారిని ఎదుర్కోవడానికి ఓ కుర్రాడిని బరిలోకి దింపింది దిల్లీ క్యాపిటల్స్. సాహిల్ పరాఖ్ అనే 18 ఏళ్ల ఆటగాడిని ఓపెనర్‌గా తీసుకొచ్చింది. ఇక్కడ అతడి ఆట గురించి తక్కువ చేయడం కాదు కానీ.. స్వింగ్ మాస్టర్లైన ఆర్సీబీ బౌలర్లను తట్టుకొని పరుగులు చేయడం చాలా కష్టం. కనీసం, పరాఖ్‌ను నాన్‌స్ట్రైకింగ్‌లోనైనా ఉంచి.. కేఎల్ రాహుల్ తొలి బంతిని ఫేస్ చేసి ఉంటే దిల్లీ పరిస్థితి భిన్నంగా ఉండేదేమో. అందరూ వైభవ్ సూర్యవంశీలా దూకుడుగా ఆడలేరు కదా.. తొలి మ్యాచ్‌లోనే డకౌట్ అయిన పరాఖ్ మానసికంగా ఇబ్బందిపడే అవకాశం లేకపోలేదు. తదుపరి మ్యాచుల్లోనూ సాహిల్‌కు అవకాశం ఇస్తామని దిల్లీ సారథి అక్షర్ పటేల్ చెప్పి మద్దతుగా నిలిచాడు. అయినా, దాన్నుంచి కోలుకుని రావడం కాస్త కష్టమే.అంతకుముందు పంజాబ్‌పై 264 పరుగులను కాపాడుకోలేకపోయిన దిల్లీ క్యాపిటల్స్‌పై ఆ మ్యాచ్ ప్రభావం కచ్చితంగా ఉండే ఉంటుంది. అక్కడ కూడా చేతిలో పడిన క్యాచ్‌లను చేజార్చుకొని ఓటమిపాలైంది. సీనియర్ అయిన కరుణ్ నాయర్‌ను సబ్‌స్టిట్యూట్‌గా తీసుకొచ్చింది. అతడికి బదులు కాస్త ఉత్సాహంగా ఉండే ప్లేయర్‌ను ఫీల్డర్‌గా తీసుకొచ్చి ఉండాల్సిందనే అభిప్రాయమూ అభిమానుల్లో వ్యక్తమైంది. ఆరంభంలో విజయాలతో మొదలైన దిల్లీ ప్రయాణం.. ఇప్పుడు ఏడో స్థానానికి పడిపోయింది.

### టాప్ బౌలర్లనూ వినియోగించుకోలేక..



వైభవ్ సూర్యవంశీ అద్భుత సెంచరీ సాధించి భారీ స్కోరు చేసినా సరే సన్‌రైజర్స్ చేతిలో రాజస్థాన్ రాయల్స్‌కు ఓటమి తప్పలేదు. 220o టార్గెట్ ఇచ్చినా బౌలింగ్ ఆప్షన్లు ఎక్కువగా ఉన్నా సరే.. రాజస్థాన్ పరాజయం చవిచూసింది. దానికి కారణం కెప్టెన్ రియాన్ పరాగ్ నిర్ణయాలు అనడంలో ఎలాంటి సందేహం లేదని క్రికెట్ విశ్లేషకుల మాట. అవును.. ప్రపంచంలోనే బెస్ట్ స్పిన్నర్లుగా పేరొందిన రవి బిష్ణోయ్, రవీంద్ర జడేజాతో కేవలం ఒక్క ఓవర్‌ను మాత్రమే వేయించాడు. సన్‌రైజర్స్ బ్యాటర్ల దూకుడు దెబ్బకు వారి చేతికి బంతిని ఇవ్వడానికి రియాన్ జంకాడు. టాప్ బౌలర్లకు ఎలా పుంజుకోవాలో బాగా తెలుసు. టీ20 క్రికెట్‌లో ఇలాంటి పరిస్థితులను ఆ ఇద్దరూ ఎన్నోసార్లు ఎదుర్కొన్నారు. వారిపై నమ్మకం ఉంచి బౌలింగ్ కొనసాగించి ఉంటే ఆర్ఆర్‌కు ఆ ఓటమి తప్పేదేమో. ఈ మ్యాచ్‌లో ఎనిమిది మంది బౌలర్లను ప్రయోగించడం గమనార్హం. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్, వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్, షిమ్రోన్ హెట్‌మయెర్‌కు మాత్రమే బంతి ఇవ్వలేదు. కీపర్‌తోనూ బౌలింగ్ చేయిస్తే బాగుండేదన్న మీమ్స్ రాజస్థాన్ సారథిపై వచ్చాయంటే.. అతడి నిర్ణయాలు ఎలాంటివో అర్థమైపోతుంది.

### ఇది మరీ ఘోరం..



నికోలస్ పూరన్ ఫామ్‌లో లేదని తెలుసు.. సునీల్ నరైన్‌ను ఎదుర్కోవడంలో ఇబ్బందిపడతాడని తెలుసు.. కానీ, అతడినే 'సూపర్' ఓవర్‌లో ఓపెనర్‌గా పంపించడమే కాకుండా.. తొలి బంతిని ఎదుర్కొనేలా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తీసుకున్న నిర్ణయం క్రికెట్ ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసింది. అదెంత ఘోర తప్పిదమో కాసేపట్లోనే ఆ జట్టుకు తెలిసొచ్చింది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మ్యాచ్‌లో షమి అద్భుతమైన సిక్స్‌తో 'సూపర్' ఓవర్‌కు తీసుకెళ్తే.. దానిని మొత్తం లఖ్‌నవూ చెడగొట్టేసుకుందని అభిమానులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కనీసం షమిని పంపినా.. ఓ సిక్స్ లేదా ఫోర్ అయినా కొట్టేవాడంటూ మీమ్స్ వచ్చేశాయి.



కేవలం రెండు పరుగులనే లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ.. సీనియర్ పేసర్, మంచి ఫామ్‌లో ఉన్న షమి చేతికి బంతినిస్తే ఏదైనా ప్రభావం చూపించి ఉండేవాడేమో. ప్రిన్స్ బౌలింగ్‌లో రింకు సింగ్ అలవోకగా తొలి బంతినే బౌండరీగా మలిచి తన జట్టును గెలిపించాడు. అంతకుముందు కేకేఆర్ ఇన్నింగ్స్‌లో చివరి ఓవర్‌ను దిగ్వేశ్ రాఠీతో బౌలింగ్ చేయించడమూ పెద్ద తప్పిదమే. ఆ ఓవర్‌లో ఏకంగా 26 పరుగులు ఇచ్చేశాడు. అదే లఖ్‌నవూ ఓటమికి మొదటి కారణం. ఇలాంటి పొరపాటు నిర్ణయాలతో లఖ్‌నవూ ఇబ్బందిపడుతోంది.

చివరిగా: ఆటగాళ్లపై నమ్మకం ఉంచడం తప్పేం కాదు. కానీ ప్రత్యర్థిని బట్టి, పరిస్థితులకు తగ్గట్టుగా కెప్టెన్ లేదా ఫ్రాంచైజీ నిర్ణయాలు తీసుకుంటేనే వారికి మేలు చేస్తాయి. లేకపోతే ఘోర ఓటములతో అభాసుపాలు కావాల్సిన పరిస్థితులు ఎదురవుతాయి.

# విరాట్ కోహ్లి వ్యూహాలు పనిచేశాయి: భువనేశ్వర్

'డ్రెస్సింగ్ రూమ్' అత్యంత కీలకమైనది. సీనియర్లతో కలిసి ఉండే అవకాశం జూనియర్లకు ఉంటుంది. అదే విధంగా ఒకరి ఆలోచనలను మరొకరు పంచుకోవడానికి ఇంతకుమించిన వేదిక మరొకటి ఉండదు. ఇక ఐపీఎల్‌లో అంతర్జాతీయ, దేశవాళీ క్రికెటర్ల వరకూ కలిసిమెలిసి ఉంటారు. అనుభవజ్ఞులు ఇచ్చిన చిన్న సూచన అయినా జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇదే విషయాన్ని ఆర్సీబీ పేసర్ భువనేశ్వర్ కుమార్ తెలిపాడు. విరాట్ కోహ్లి డ్రెస్సింగ్ రూమ్‌లో ఇచ్చే ఇన్‌పుట్స్, తమ జట్టు మైండ్‌సెట్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ఇప్పటి వరకు కోహ్లి ఏం చేశాడో.. నేనేం చేశానో అనేది అవసరం లేదు. ఐపీఎల్‌లో పోటీ తీవ్రం. మానసికంగానూ బలంగా ఉండాలి. ప్రతి మ్యాచ్‌కు ముందూ విరాట్ కోహ్లి సహచరులకు సూచనలు ఇస్తాడు. అది చిన్నవే కావచ్చు. కానీ, జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తాయి. అందులో ఎక్కువగా వర్కౌట్ అవుతాయి. అతడు ఎలా మాట్లాడాడా? ఏం చెప్పాడు? అనేది ముఖ్యం. బ్యాటింగ్‌లో ఉన్న అనుభవంతో ఏదైనా చెప్పాడంటే మాకు ఎంతో హెల్ప్ అవుతుంది. నేనెప్పుడూ వ్యక్తిగత ప్రదర్శనను చూడను. ఏదైనా సరే జట్టుగా గెలుస్తామని చెబుతా. ఫలితంతో సంబంధం లేకుండా ఎవరైనా మన ప్రదర్శనను అభినందిస్తే బాగుంటుంది. మన బౌలింగ్ బాగుండి.. అవతల ఎండ్ నుంచి వేసే బౌలర్ వికెట్ తీసినా.. ఆనందమే. అక్కడ జట్టుకు ఉపయోగం" అని భువనేశ్వర్ తెలిపాడు. ఈ మ్యాచ్‌లో భువనేశ్వర్ 3 వికెట్లు తీశాడు.

### 9000o పరుగులు చేసిన కోహ్లి

ఐపీఎల్‌లో 9వేలకుపైగా పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా విరాట్ కోహ్లి నిలిచాడు. ఇప్పటి వరకు 275 మ్యాచుల్లో 9,102 పరుగులతో కొనసాగుతున్నాడు. ఇందులో 8 సెంచరీలు, 66 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఐపీఎల్‌లో అత్యధిక శతకాలు చేసిన బ్యాటర్‌గానూ కోహ్లినే ఉన్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే విరాట్ 8 మ్యాచుల్లో 351 పరుగులు నమోదు చేశాడు.



## పంజాబ్‌పై రాజస్థాన్ రాయల్స్ విజయం

ఇంటర్నెట్‌డెస్క్: ఐపీఎల్ 2026లో భాగంగా ముల్లాన్‌పుర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ రాయల్స్ 19.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 228 పరుగులు చేసింది. ఈ సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు ఇది తొలి ఓటమి. రాజస్థాన్ బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ (51; 27 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), ఫెర్రీరా (52లి; 26 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. వైభవ్ సూర్యవంశీ (43; 16 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) రాణించాడు. రియాన్ పరాగ్ (29) ఫర్వాలేదనిపించాడు. శుభమ్ దూబె (31) నాటౌట్‌గా నిలిచాడు. ధ్రువ్ జురెల్ (16) బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. పంజాబ్ బౌలర్లలో యుజ్వేంద్ర చాహల్ 3, అర్ష్‌దీప్ సింగ్ 1 వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు పంజాబ్ కింగ్స్ బ్యాటర్లలో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (59; 44 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) శుభారంభాన్ని అందించాడు. ఇన్నింగ్స్ చివర్లో మార్కస్ స్టోయినిస్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. అతడు కేవలం 22 బంతుల్లోనే 4 ఫోర్లు, 6 సిక్స్‌ల సాయంతో 62 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ (30), కూపర్ కానెల్లీ (30), ప్రియాంశ్ ఆర్య (29) ఫర్వాలేదనిపించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో యశ్‌రాజ్ పుంజా 2, జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్ తలో వికెట్ తీసుకున్నారు.



# మాచర్ల శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రారంభం

## అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారులు





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 28**

మాచర్ల శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు గ్రంథాలయ అధికారి అధ్యక్షతన యం.ఇ.ఓ-1 కోటేశ్వర రావు,యం.ఇ.ఓ-2 ఎ. సురేష్‌లచే ప్రారంభించబడ్డాయి. ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు జరిగే ఈ శిబిరాల్లో రోజుకొక కార్యక్రమం నిర్వహించనున్నారు.
విద్యార్థులు వేసవి సెలవులను విజ్ఞాన పోషణకు ఉపయోగించుకోవాలని, గ్రంథాలయంలో ఉన్న కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలని యం.ఇ.ఓ లు సూచించారు.
ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ గాదె కిరీటి రెడ్డి, పుల్లారావు, కేళం ఆదినారాయణ, మాచర్ల సుందరరావు, లాల్ సాహెబ్ తదాదరులు పాల్గొన్నారు.

# వి.కోటలో ఆంధ్రజ్యోతి విలేఖరి దారుణ హత్య



**జనసముద్రం న్యూస్, వీకోట/ మదనపల్లి, 28 ఏప్రిల్ :-**

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం వి.కోటలో ఆంధ్రజ్యోతి విలేఖరి దారుణ హత్యకు గురియాయ్యడు. ఏబీఎన్ విలేకరి జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం వాకింగ్ చేసే సమయంలో గుర్తు తెలియని ఆగంతకులు వెంటాడి కత్తులతో నరికిన చంపేశారు. ఒక్కసారిగా కత్తులతో నరుకుతుంటే ప్రాణాలు కాపాడుకోలేని స్థితిలో మూగజీవిగా చనిపోయిన ఏబీఎన్ విలేకరి జగన్మోహన్ రెడ్డి. వి కోట పోలీసులు ఘటనస్థలం కు చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహం ను పోస్టుమార్టం కొరకు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ విషాద ఘటనపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర నిరసన తెలియజేసి నిందితులను ఎన్కౌంటర్ చేయాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు.

# డీజిల్ కొరతపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం : తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్



**జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా,ఏప్రిల్ 28;**

కారంపూడి మండలంలో పెట్రోల్ బంక్ లను తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మంగళవారం పరిశీలించారు . ఈ సందర్భంగా మండల పరిధిలోనీ ఉన్న 6 పెట్రోల్ బంకులను మండల ఉన్నతాధికారులు ఎంపీడీఓ గంట. శ్రీనివాస్ రెడ్డి, ఏఓ పొట్ల. నరసింహరావు, ఎస్సై వాసు వాహనదారులకు డీజిల్ సరఫరా అందుతుందా లేదా అని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మీడియాతో మాట్లాడుతూ.. ఇంధన కొరత లేదని,అన్ని బంకుల నుంచి సరఫరా జరుగుతుందని అయన తెలిపారు. పెద్ద వాహనాలకు రూ. 2 వేలు, ద్విచక్ర వాహనాలకు రూ. 200 చొప్పున ఇంధనం అందించాలని పెట్రోల్ బంక్ యాజమాన్యాన్ని ఆదేశించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అయన హెచ్చరించారు.

# పురుషోత్తపట్నం-పోలవరం ఫెర్రీ వేలం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 28/ జనసముద్రం న్యూస్ :**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పురుషోత్తపట్నం-పోలవరం ఫెర్రీ వేలంపాటలో పాలడుగు రత్నాజీ రావు అత్యధికంగా రూ. 36,54,999 టెండర్ వేసి పాటను దక్కించుకున్నారు. నలుగురు పోటీదారులు పాల్గొన్న ఈ వేలం ప్రక్రియను జిల్లా ప్రజా పరిషత్ ఆర్.ఓ. కె. శ్రీనివాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ ప్రస్తుత ప్రతిపాదనలను తుది అనుమతి కోసం కాకినాడ జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి పంపినట్లు తెలిపారు. వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని నిబంధనల ప్రకారం పురుషోత్తపట్నం, పోలవరం గ్రామపంచాయతీలకు 12.5 శాతం చొప్పున,



సీతానగరం, పోలవరం మండల పరిషత్ లకు 25 శాతం చొప్పున, కాకినాడ, ఏలూరు జిల్లా పరిషత్ లకు 12.5 శాతం చొప్పున విభజించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ఎం.పి.పి జి.జ్యోత్స్న, పోలవరం ఎం.పి.పి ఎస్.వెంకట రెడ్డి, ఇంచార్జ్ ఎం.డి.ఓ కె.వి.ఎస్.ఎస్.ఎస్. మూర్తి మరియు డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి.రెడ్డి, ఏవో సుబ్రహ్మణ్యం, సంయుక్త కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరంలో ప్రారంభమైన వేసవి విజ్ఞాన తరగతులు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 28/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక శాఖ గ్రంథాలయంలో మంగళవారం వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభమయ్యాయి. గ్రంథ పాలకుడు టి. అరుణ్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి. భాస్కరరావు, ఉపాధ్యాయులు జి. శేఖర్ బాబు, ఎస్. రామకృష్ణ, మండల యు టి ఎఫ్ అధ్యక్షులు ఆర్. పాపారావు, మరియు కనుమూరి త్రిమూర్తులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
గ్రంథాలయాల ప్రాముఖ్యతను, జూన్ 6 వరకు జరిగే ఈ శిక్షణ తరగతుల వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను అతిథులు వివరించారు. విద్యార్థిని జి. కిరణ్మయి 'హనుమాన్ చాలీసా'ను, ఎస్. శ్రావణి బృందం 'ఏ దేశమేగినా' దేశభక్తి గేయాన్ని ఆలపించారు. మొదటి రోజు విద్యార్థులకు 'ఆవు-పులి' కథను వివరించి, చిత్రలేఖనం మరియు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు, శీతల పానీయాలు పంపిణీ చేశారు. ఈ వేసవి శిబిరం విద్యార్థుల మేధోవికాసానికి ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# ద్వారకాతిరుమల శ్రీవారికి భక్తుల విరాళాల వెల్లువ.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ముగ్గురు భక్తులు మంగళవారం రూ.3,00,116 /- హైదరాబాద్‌కు చెందిన యన్. సూర్య వెంకట సత్యప్రసాద్ రూ.1,00,116/- మరొక దంపతులు గుంటూరుకి చెందిన గెడ్డం రాధాకృష్ణమూర్తి కుటుంబ సభ్యులు రూ.1,00,000/-మరొక దంపతులు గుంటూరుకు చెందిన గెడ్డం కల్పవల్లి శ్రీవారి విమాన గోపుర స్వర్ణమయ పథకానికి రూ. 1,00,000/- విరాళాన్ని చెక్కు ద్వారా ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు, సూపర్నెంట్ కె.దుర్గాప్రసాద్ దాతలను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన, విమాన గోపుర బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.



# భయపడడానికి టెస్ట్ ట్యూబ్ బేబీలు ఎవరు లేరిక్కిడ..?

- బీరు బాటిల్స్ వేసి బెదరించాలని చూస్తారా..?
- పిన్నెల్లి సోదర్లకు మగతనం ఉంటే చర్చకు రండి..!
- సైకో మూకలకు ఖచ్చితంగా బుద్ధి చెప్తాం..!
- మాజీ ఎమ్మెల్యేకు జూలకంటి మాస్ వార్నింగ్..

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి , ఏప్రిల్ 28 :**

మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గా తనను ప్రకటించిన రోజునే తాను అన్నింటికి సిద్ధపడే ఉన్నానని, భయపడడానికి తానేం టెస్ట్ ట్యూబ్ బేబీని కాదని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి తనదైనశైలిలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తి లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెంటచింతల మండలం పశర్లపాడు గ్రామంలో తన కాన్వాయ్ పై జరిగిన బీరు బాటిల్ దాడిపై మీడియా సమావేశంలో స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో పిన్నెల్లి లాంటి గుంటనక్కలను ఎంతో మందిని చూశానని, దమ్ము, దైర్యం ఉంటే మాచర్ల సెంటర్ లో ఒక్కడినే నిలబడతా.. వచ్చి టచ్ చేసి చూడండి అంటూ సవాల్ విసిరారు. శాసన సభ్యుడిపై అకతాయిలెవరు దాడి చేయరని, పథకం ప్రకారం జరిగిన దాడి అని



చెప్పారే, ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని తెల్చి చెప్పారు. మగతనం ఉంటే మాచర్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా.. రామకృష్ణారెడ్డి అంటూ ప్రశ్నించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడి చేస్తే.., వాటి పరిణామాలు వేరే స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు.

**పిన్నెల్లి సోదర్లకు మగతనం ఉంటే చర్చకు రండి..!**

పిన్నెల్లి సోదర్లకు మగతనం ఉంటే నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు రావాలని ఎమ్మెల్యే జూలకంటి సవాల్ విసిరారు. పరాన్నజీవులుగా మారి ప్రజలను దోచుకుని వేల కోట్ల రూపాయలు పోగేసుకున్నారని ఆరోపించారు. పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టేందుకు రాజకీయ కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దాడులకు తెగపడుతున్నారని విమర్శించారు. ప్రజల సొమ్ము అక్రమంగాదోచుకుని, విలాసవంతంగా జీవించాలని తనకు లేదని, పిన్నెల్లి సోదర్లు దోచకున్న ప్రతి రూపాయిలోప్రజలరక్తంపిండికూడగట్టుకున్నవేనన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నియోజకవర్గాన్ని తాగు, సాగు నీటి ప్రాజెక్టులను నిర్మించి, అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కృషి చేస్తుంటే, ఈ ప్రాంతాన్ని రక్తసిక్తం చేయాలని పిన్నెల్లి రాక్షస మూక ప్రయత్నిస్తోందని విచారం వ్యక్తం చేశారు.

**సైకో మూకలకు ఖచ్చితంగా బుద్ధి చెప్తాం..!**

కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, వస్తున్న పెట్టుబడులు, అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ప్యాలెస్ లో ఉన్న సైకో జగన్ పిచ్చి పీక్ స్టేజీకి చేరుతొందని ఎమ్మెల్యే జూలకంటి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రప్పా రప్పా అంటూ రెచ్చిపోతున్న సైకో మూకలన్నింటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో బుద్ధి చెప్తారన్నారు. దేశ వ్యాప్తంగా వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం వాటా ఏపీ వస్తున్నాయంటే అది చంద్రబాబు పట్ల కంపెనీలకు ఉన్న నమ్మకమని హర్షం వ్యక్తం చేశారు. యువత ఉపాధే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నేడు కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

# ద్వారకాతిరుమల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం.

## విద్యార్థులకు విజ్ఞానం, వినోదం అందించడమే లక్ష్యం: గ్రంథాలయ అధికారి రామకృష్ణ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 28 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు,వేసవిసెలవులనువిజ్ఞానదాయకంగా మార్చుకునేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన 'వేసవి విజ్ఞాన శిబిరం' సమ్మర్ క్యాంప్ మంగళవారం ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయంలో ఘనంగా ప్రారంభమైంది. ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు సుమారు 40 రోజుల పాటు ఈ శిబిరం కొనసాగనుంది.ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులకు విభిన్న అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, విద్యార్థులకు వినోదాన్ని పంచుతూనే వారిలో మేధోశక్తిని పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. ఈ శిబిరంలో



విద్యార్థులకు ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పిస్తారు.
నైపుణ్యాలు: స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ బేసిక్స్.
కృత్యాలు: పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్, వ్యాసరచన.
క్రీడలు: చెస్, క్యారమ్స్.
విజ్ఞానం: జనరల్ నాలెడ్జ్, క్విజ్ పోటీలు, నీతి కథలు.ఉత్సాహంగా ప్రారంభమైన తొలిరోజు శిబిరం ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి రోజు విద్యార్థులకు నీతి కథలు మరియు సాధారణ జ్ఞాన అంశాలపై బోధన చేశారు.
ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన ఎస్ జి టి టీచర్ శ్రీవల్లి విద్యార్థులకు ఆసక్తికరంగా పాఠాలను వివరించారు. శిక్షణ అనంతరం ఆయా అంశాల్లో పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ అధికారి వై.సి.హెచ్. రామకృష్ణ, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సెలవుల్లో విద్యార్థులు సెల్‌ఫోన్లకు పరిమితం కాకుండా, గ్రంథాలయాలు నిర్వహించే ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# పూళ్ళ గ్రంథాలయంలో 'వేసవి విజ్ఞాన శిబిరం' ప్రారంభం.

- విద్యార్థులకు డిజిటల్ లిటరసీ, కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో శిక్షణ.
- ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 28.**

ఏలూరు జిల్లా భీమడోలు మండలం పూళ్ళ గ్రామంలోని తోట వెంకటరామయ్య మెమోరియల్ శాఖ గ్రంథాలయంలో "కథ-కథనాలు- సృజనాత్మకత దృశ్యాలు" అనే ఇతివృత్తంతో వేసవి విజ్ఞాన శిబిరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామంలోని విద్యావేత్తలు, వివిధ శాఖల అధికారులు హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.గ్రంథ పాలకుడు డి.ఎన్.బి. అమర్నాథ్ మాట్లాడుతూ.. గత 6 ఏళ్లుగా ఈ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు ఈ శిబిరం కొనసాగుతుందని వివరించారు. శిక్షణా/సమీక్ష ఫౌండేషన్ల సహకారంతో విద్యార్థులకు డిజిటల్ లిటరసీ, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ వంటి ఆధునిక అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం సమగ్ర శిక్షా ద్వారా అందిస్తున్న కథలు, కామిక్స్ వంటి పుస్తకాలు పిల్లల్లో పఠనాసక్తిని





పెంచుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఎం.ఎం. పురం జిల్లా పరిషత్తు ఉపాధ్యాయులు మస్తాన్ మాస్టర్ మాట్లాడుతూ.. నగరాల్లో భారీ ఫీజులు చెల్లించి నేర్చుకోవాల్సిన కంప్యూటర్, డిజిటల్ విద్యను ఇక్కడ ఉచితంగా అందిస్తున్నారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. గణిత నిపుణులు పరశురామ్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో గణితంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన పూళ్ళ విద్యార్థులను అభినందించారు. చారిత్రక బ్రౌన్ నిఘంటువులో ప్రస్తావించబడిన పూళ్ళ వంటి పుణ్యభూమిలో విద్యార్థులు అసామాన్య ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు.గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి పి. లక్ష్మీ సుజనా మాట్లాడుతూ.. అజ్ఞానాన్ని తొలగించేవారే గురువులని, పెద్దలను గౌరవించడం మన సంస్కృతి అని గుర్తుచేశారు.
సెలవుల్లో పుస్తకాలతో దూరం కాకుండా, లైబ్రరీకి రావడం ద్వారా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ మరియు లోకజ్ఞానం పెరుగుతాయని ఆమె తెలిపారు.ఈ శిబిరంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు బి. పరశురామ్, మస్తాన్ మాస్టర్, గేదెల ఈశ్వరమ్మ, లక్ష్మీ సుజనా వంటి నిపుణులచే డ్రాయింగ్, పెయింటింగ్, చదరంగం, యోగా, హ్యాండ్ రైటింగ్, భగవద్గీత పారాయణం వంటి అంశాలలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ పులిచెర్ల వెంకట కృష్ణారావు, వెంకటగిరిధర్, కిషోర్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. పరిసర గ్రామ ప్రజలు ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు తమ పిల్లలను లైబ్రరీకి పంపి ఈ శిబిరాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# మాచర్ల అర్బన్ ఎస్సై గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కత్తి స్వర్ణలతకు ఘన సత్కారం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 28;**

ఇటీవల మాచర్ల అర్బన్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కత్తి స్వర్ణలత ను మంగళవారం మాచర్ల అర్బన్ పోలీస్ స్టేషన్లో పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులతో కలిసి బొకే అందజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. మాచర్ల పట్టణానికి యంగ్ డైనమిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా స్వర్ణలత బాధ్యతలు చేపట్టడం గర్వకారణంగా ఉందని అన్నారు.
పట్టణంలోని శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ప్రజలకు పోలీసులకు మధ్య స్నేహ పూర్వక సంబంధాలు ఉండే విధంగా చూడాలని, ఎస్సీ ఎస్టీలపై దాడులు,





అత్యాచారాలు జరిగినప్పుడు రిపోర్ట్ ఇచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లోనే బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు నివసించే ప్రాంతంలోయువత చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, వారు అసాంఘిక కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్నారని అందుచేత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటువంటి ప్రాంతాలలో చట్టాల పట్ల అవగాహన కలిగే విధంగా యువతను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి నెల చివరి వారంలో గ్రామాల్లో నిర్వహించే పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమంలో పోలీస్ వారు హాజరయ్యే విధంగా చూడాలని సమస్యలను పరిష్కరించాలని ఆమెను కోరారు. ఎస్సై స్వర్ణలత సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.
ఈ కార్యక్రమంలో దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, సీనియర్ దళిత నాయకులు కర్రా చిన రంగయ్య,
బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి, దేరంగుల నాగలక్ష్మి తదితరులు పాల్గొని ఎస్సై కి అభినందనలు తెలిపారు.

# మేడేను జయప్రదం చేయండి

- ప్రతి కార్మిక వాడలో మేడే జెండాను ఎగరవేయాలి
- చికాకో నగర అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి..



**కుక్కునూరు ది 28 ఏప్రిల్ 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మేడే జయప్రదం కోరుతు జిసిసి కార్యాలయం వద్ద మేడే పోస్టర్లు విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూఎం.చికాగో అమరవీరుల స్పూర్తితో కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుతం అమలులోకి తీసుకువస్తున్న 12 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకొని, 8 గంటల పని విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసే కుట్రలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం వారు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మండలంలోని అన్ని కార్మిక ప్రాంతాల్లో మేడే జెండా ఎగురవేసి మేడే విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కడారి తిరపతయ్య, తిరోజుల సురేష్,కారం రమేష్,లాడే వెంకట్రావు,నెర్రబోయిన సాయిరాం, నిర్మల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 28 ఏప్రిల్ :-**

ఈతకు వెళ్లి యువకుడు గల్లంతైన సంఘటన మంగళవారంఅన్నమయ్యజిల్లాలోనిపీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని ఆరమడక గ్రామానికి చెందిన రంజిత్ కుమార్ తన స్నేహితులతో కలిసి కొత్తపల్లి చెరువుకు ఈతకు వెళ్ళాడు. చెరువులో దిగి ఈత ఆడుతుండగా గల్లంతయ్యాడు. సహచరులు కేకలు వేయడంతో స్థానిక ప్రజలు అక్కడికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు.

రంజిత్ కుమార్ ఆచూకీ లభించకపోవడంతో వెంటనే అగ్నిమాపక, పోలీస్ అధికారులకు సమాచారం అందించగా వారు వెంటనే చెరువు వద్దకు చేరుకొని ముమ్మరంగా గాలిస్తున్నారు. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

# కంభంపాడు లో స్పోకెన్ ఇంగ్లీష్ మరియు నైతిక, ఆధ్యాత్మిక విలువలపై ఉచిత శిక్షణ



**జనసముద్రంన్యూస్,మాచర్ల రూరల్, ఏప్రిల్ 28:**

శ్రీ రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గం లోని కంభంపాడు గ్రామంలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని మరియు విద్యార్థులకు ఇంగ్లీష్ మరియు నైతిక ఆధ్యాత్మిక విలువపై ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మెట్టు గోవిందు రెడ్డి తెలియజేశారు. మే రెండో తేదీ నుంచి 31వ తేదీ వరకు శిక్షణ జరుగుతుందని ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఖమ్మంపాడు గ్రామంలోని బ్రహ్మం గారి గుడి పక్కన గల ప్రాథమిక పాఠశాలలో జరుగును మరిన్ని వివరాలకు.. మెట్టు గోవిందు రెడ్డి 9440006813, 9346162835 మరియు ఇందూరి సీతయ్య 9391863558, కంచర్ల జగన్ 9885986181లలో సంప్రదించగలరని శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారు తెలియజేశారు.

# మాచర్లలో ఆందోళన నిర్వహించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు






**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, ఏప్రిల్ 28 ;**

ఐజేయు, ఏపీయూడబ్ల్యూజే , ఏపీఈఎంజెఏ , ఏపీయూ డబ్ల్యూజే(ఎఫ్) యూనియన్ల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ హత్యకు నిరసనగా జర్నలిస్ట్ లు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గానికి చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు పాల్గొన్నార. అనంతరం మాచర్ల తహసీల్దార్ బి.కిరణ్ కుమార్ కు మెమోరాండం అందజేశారు.

" ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం" అంటూ జర్నలిస్ట్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్యకు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై ఇటువంటి దాడులు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు ఫేషియల్ ఇబ్బందులు పాత పద్ధతి కొనసాగించాలని విజ్ఞప్తి

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.ఏప్రిల్, తేది 28**



అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, బూదరాళ్ల పంచాయతి వంతమర్రి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలు ఫేషియల్ విధానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొత్త విధానంతో పనిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పనులు సక్రమంగా సాగడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.పనికి వచ్చిన వారిని నమోదుచేయడంలోఆలస్యం జరుగుతోందని, పనిలో అనవసర ఇబ్బందులు పెరుగుతున్నాయని వారు తెలిపారు.

పాత పద్ధతిలోనే హాజరు నమోదు, పనుల నిర్వహణ కొనసాగితే కూలీలకు సౌకర్యంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం స్పందించి గ్రామీణ కూలీల సమస్యలను గుర్తించి, ఉపాధి హామీ పనులు సజావుగా జరిగేలా పాత విధానాన్ని పునరుద్ధరించాలని కూలీలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కాన్వాయ్ పై జరిగిన దాడి ఓ పిరికిపంద చర్య ఇలాంటి తాటాకు చప్పుల్ల కు ఎమ్మెల్యే భయపడడు: నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 28:**



ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, నవులూరి శివారెడ్డి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలంలోని పశర్లపాడు గ్రామంలో సోమవారం జరిగే పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కాన్వాయ్ పై మద్యం మత్తులో కొందరు యువకులు బీరు సీసాలతో దాడికి పాల్పడటం పిరికిపంద చర్య గా భావిస్తున్నాను అని మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవ్వులూరి శివారెడ్డి అన్నారు. ఇలాంటి పిరికిపంద చర్యలకి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బయపడేవారు కాదు. మీకు ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కొండి, అంతేగానీ ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య లో మంచి పద్ధతి కాదని, ఇలా ఒక శాసన సభ్యుని వాహనాలపై దాడి చేయటం మీ చేతకాని తనానికి నిదర్శనమని శివారెడ్డి పేర్కొన్నారు.

ఏది ఏమైనా గానీ ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి వాహనాలపై జరిగిన దాడిని తాను పూర్తిగా ఖండిస్తున్నట్లు నవులూరి శివారెడ్డి తెలియజేశారు. ఇలాంటి వారిపై పోలీసువారు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆంధ్రజ్యోతి విలేఖరి హత్య నిందితులపై ఇనుప పాదం మోపాలి.. కొమరా.

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 28:**



చిత్తూరు జిల్లా వి.కోట మండల ఆంధ్ర జ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి ని అతి దారుణంగా హత్య చేసిన నిందితులపై పోలీసులు ఇనుప పాదం మోపాలని, మెతక వైఖరి అవలంబించి ,లా అండ్ ఆర్డర్ దెబ్బతింటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని రాష్ట్ర మాజీ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గం సీనియర్ నాయకులు ఒంటిమిట్ట మండల దేశం నాయకులు కొమరా వెంకట నరసయ్య అన్నారు. మంగళవారం ఒంటిమిట్ట హరిత హోటల్ లో మండల టిడిపి సీనియర్ నాయకుడు మామిళ్ల ఈశ్వరయ్య తో కలిసి విలేకరులతో మాట్లాడటం జరిగింది. వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై ఈరోజు దారుణంగా హత్యకు గురైన ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి పోరాట పటిమ రాష్ట్ర పత్రిక రంగంలో ఒక చిరస్మరణీయమైన సంఘటనగా నిలిచిపోతుందన్నారు.

హత్యకు గురైన విలేఖరి జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యాజమాన్యం కోటి రూపాయల పరిహారాన్ని చెల్లించి రాష్ట్ర పత్రిక రంగంలో మార్గదర్శిగా రాధాకృష్ణ నిలవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం విలేకరి కుటుంబానికి తక్షణం ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేలు తలపెట్టాలని అటు యాజమాన్యానికి ఇటు ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రాష్ట్రంలో ఇలాంటి భయానక సంఘటనలు తిరిగి జరగకుండా ఉండేలా కఠిన వైఖరితో పోలీసులు వ్యవహరించాలని కోరారు. అతి కిరాతకమైనఈ హత్యను రాష్ట్రంలోని విద్యావంతులు మేధావులు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రజ్యోతి ఏబీఎన్ యాజమాన్యంపై నిరంకుశ ధోరణితో దాడులకు తెగబడిన వైఎస్ఆర్ పార్టీ రాష్ట్రంలో ఇప్పటికే పుట్టగతులు లేకుండా పోయిందని, ఆ పార్టీ దౌర్జన్యాలను దురాగతాలను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# పదవి చిన్నదైనా మనసు సాధారణం ప్రజల మనసు గెలిచిన బంటు లక్ష్మణ్"



**జిల్లా ఇంచార్జి జనసముద్రంన్యూస్ ఏప్రిల్ తేది 28**

అల్లూరి సీతారామ రాజు జిల్లా:బాలారం గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలోతెలుగు దేశం పార్టీ లో కూటమి ప్రభుత్వం లో రాజకీయ విధానం లో అతి పిన్న వయసులోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని ఎస్టీ సెల్ అధ్యక్షుడు గా ఎదిగిన యువ నాయకుడ బంటు లక్ష్మణ్ తన సరళ స్వభావంతో, వినయంతో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. పదవి ఎంత చిన్న దైనా, మొదట మండల సహాయ కార్యదర్శి గా, ప్రస్తుతం తాను ఎస్టీ సెల్ అధ్యక్షుడు అన్న భావన లేకుండా అందరిని కలుపుకుని వెళ్లే ఆయన వ్యక్తిత్వం ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు, ఈరోజు టిడిపి గ్రామ పంచాయతీ అధ్యక్షుడు గా రాజకీయాల్లో నిగర్వి, నిష్కల్మషతకు ప్రతీకగా నిలిచిన లక్ష్మణ్ ఎప్పుడూ ప్రజల సమస్యలపై స్పందిస్తూ, వారి కోసం అహర్నిశలు కృషి చేసే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తన చుట్టూ ఎలాంటి పరిస్థితులు ఉన్నా, మంచి కోసమే ఆలోచించే మనసున్న నాయకుడిగా ఆయనకు విశేష గౌరవం ఉంది.

రాజకీయాలు పక్కన పెడితే, వ్యక్తిగతంగా స్నేహపూర్వకత, ఆప్యాయత కలిగిన వ్యక్తిగా ఆయన అందరికీ ఆప్తుడిగా నిలుస్తారు. కుటుంబ సభ్యుడిలా అందరితో మమేకమై ఉండే ఆయన స్వభావం మరింత ఆదరణను తెచ్చిపెట్టింది.

ఈ సందర్భంగా లక్ష్మణ్ వెల్లువెత్తుతున్నాయి. ఆయన జీవితం సుఖశాంతులతో నిండిపోవాలని, మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని స్నేహితులు, అభిమానులు, ప్రజలు హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నారు.

ప్రజల మధ్యే ఉండి, ప్రజల కోసమే జీవించే నాయకుడిగా ఆయన ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని అందరూ కోరుకుంటున్నాం.

ప్రస్తుతం టిడీపి గ్రామ పంచాయితీ అధ్యక్షుడు గా మాజీ సర్పంచ్ శ్రీరాములు అడుగు జాడ లో నడిచి త్వరలో జరగనున్న పంచాయితీ సర్పంచ్ గా పోటీ చేసి విజయం సాధించే విధంగా సహాయం చేయాలని పంచాయతీ ప్రజలను ఆయన కోరారు.

# భూదరాళ్ల పంచాయతీలో రూ.80 లక్షల నిధుల దుర్వినియోగమయ్యాయని ప్రజల ఆగ్రహం.. ఆడిట్ చేసి నిగ్గుతేల్చాలని ప్రజల డిమాండ్.

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.ఏప్రిల్, తేది 28**



అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలంలోని భూదరాళ్ల పంచాయతీలో అభివృద్ధి పేరుతో నిధుల్లో భారీ అవకతవకలు జరిగాయంటూ గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ పంచాయతీలో ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, విడుదలైన నిధులు ఎక్కడ ఖర్చయ్యాయనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.32 గ్రామాలు, 4500కు పైగా ఓటర్లతో ఉన్న ఈ పెద్ద పంచాయతీకి 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు కోటి రూపాయల నిధులు వచ్చినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.అయితే ఆ నిధులు గ్రామాభివృద్ధికి కాకుండా పక్కదారి పట్టించబడ్డాయంటూ సర్పంచ్ సాగిన సంజీవ్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

వీధి లైట్లు పేరిట 14,81,847, బ్లీచింగ్ & శానిటేషన్ పేరిట ₹16,20,708,వాటర్ సప్లై రిపేర్ల పేరిట ₹5,91,976 అలాగే సీసీ రోడ్లు, రచ్చబండలు, లీకేజీ మరమ్మతులు, కన్స్ట్రక్షన్ పనులు, గ్రావెల్ రోడ్లు వంటి పనులు చేసినట్లు రికార్డుల్లో చూపించినా!వాస్తవానికి పనులు జరగలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొత్తం దాదాపు 80 లక్షల వరకు నిధులు దుర్వినియోగం అయ్యాయని పంద్ర పరిమేష్ లో వెల్లడించారు.పనులు ఎక్కడ జరిగాయి? ఖర్చు చేసిన ఆధారాలు ఎక్కడ? ప్రజల ప్రశ్నలు అడుగుతున్నారని అన్నారు.

రహదారులు లేక రాకపోకలకు ఇబ్బందులు,వైద్య సౌకర్యాల లేమి, గర్భిణీలను ఆసుపత్రులకు తరలించడంలో తీవ్ర ఇబ్బందులు,పాముకాటు, అనారోగ్య సమయంలో ప్రాణనష్టం, ప్రమాదం వంటి సమస్యలు ప్రజలు ఎదురకొంటున్నారని అన్నారు.ఇన్ని సమస్యలు ఉన్న కోటి రూపాయల నిధులు ఖర్చయినట్లు చూపించడం ఎలా సాధ్యమైందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు కంకిపాటి శివ మాట్లాడుతూ పంచాయతీ ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని మండిపడ్డారు.సర్పంచ్ సంజీవ్ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.ఖర్చు చేసిన ప్రతి రూపాయిపై పూర్తి ఆడిట్ నిర్వహించాలని,దుర్వినియోగం చేసిన నిధులను వెంటనే వసూలు చేయాలని,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,గ్రామాల్లో తక్షణ అభివృద్ధి పనులు ప్రారంభించాలని అన్నారు.

అలాగే అధికారులు వెంటనే స్పందించి ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని, లేకపోతే తీవ్ర ఆందోళనలు చేస్తామని భూదరాళ్ల పంచాయతీ ప్రజలు హెచ్చరించారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ద్వారకా తిరుమలలో నేత్రపర్వంగా సూర్య, చంద్ర ప్రభల వాహన సేవ.

## అహల్య శాప విమోచన అలంకారంలో దర్శనమిచ్చిన చిన్న వెంకన్న



శ్రీ అహల్య శాప విమోచన అలంకారంలో స్వామివారు.



సూర్యప్రభ వాహనంపై స్వామివారు.



చంద్రప్రభ వాహనంపై శ్రీవారు

**జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 28**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైశాఖ మాస తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం స్వామివారు భక్తులకు వివిధ అలంకారాల్లో, వాహనాలపై దర్శనమిచ్చి కనువిందు చేశారు. తెల్లవారుజామున స్వామివారు 'అహల్య శాప విమోచన' అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పురాణ గాథను స్మరింపజేసేలా సాగిన ఈ అలంకార సేవను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

సూర్యప్రభ వాహన సేవ

అనంతరం ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లను సూర్యప్రభ వాహనంపై వేంచేపు చేశారు. రంగురంగుల పుష్పాలతో వాహనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, ప్రత్యేక హారతులు సమర్పించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారి గ్రామోత్సవం ప్రధాన రాజగోపురం మీదుగా క్షేత్ర పురవీధుల్లో కనుల పండువగా జరిగింది. భక్తులు అడుగడుగునా స్వామివారికి నీరాజనాలు పలికారు.

వెన్నెల వెలుగులో చంద్రప్రభ వాహన సేవ

రాత్రి వేళ స్వామివారు చంద్రప్రభ వాహనంపై అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. చల్లని వెన్నెల వంటి స్వామివారి దర్శనం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని మిగిల్చింది. ఈ వేడుకల్లో ఆలయ అధికారులు, అర్చకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

నేడు జరగనున్న కార్యక్రమాలు.

ఉదయం 07:00 గంటలకు హనుమద్వాహనము పై శ్రీస్వామివారి గ్రామోత్సవము, రాత్రి 07:30 గంటలకు ఎదుర్కోలు ఉత్సవము అనంతరం వెండి శేషవాహనముపై శ్రీస్వామివారి గ్రామోత్సవము.

# ఘనంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ





**నెల్లూరు, ఏప్రిల్ 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు విద్యుత్ భవనంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ఎక్స్-ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా మరియు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి సమక్షంలో విగ్రహ ఆవిష్కరణ జరిగింది.

ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైన మరియు సమగ్రమైన రాజ్యాంగాలలో ఒకటిగా నిలిచిందని తెలిపారు. విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు కలిగిన భారతదేశాన్ని ఒకే దారిలో నడిపించే శక్తి ఈ రాజ్యాంగంలో ఉందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఎన్నో కష్టాలు, అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ దేశం కోసం చేసిన కృషి అపూర్వమని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, న్యాయం, గౌరవం కల్పించేలా రూపొందించబడిందని అన్నారు.

ప్రస్తుత కాలంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న సమయంలో కూడా రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం అత్యంత అవసరమని, ముఖ్యంగా ప్రజాసేవలో ఉన్న అధికారులు రాజ్యాంగ సూత్రాలను పాటిస్తూ పని చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ వంటి కీలక రంగాల్లో పనిచేసే సిబ్బంది పారదర్శకత, బాధ్యతాయుత సేవల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని, అదే అంబేద్కర్ కి నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది వేశిందని, అది లేకపోతే వ్యవస్థలు సక్రమంగా నడవలేవని అన్నారు. అంబేద్కర్ గారు మరియు వారి బృందం ఎంతో కష్టపడి రూపొందించిన ఈ రాజ్యాంగం ప్రతి పౌరునికి రక్షణగా నిలుస్తుందని, సామాజిక న్యాయం మరియు సమానత్వాన్ని బలపరుస్తుందని తెలిపారు.

ప్రతి ప్రభుత్వ అధికారి రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని, తమ విధుల్లో రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సేవ చేయడం ఒక పవిత్ర కర్తవ్యమని, విద్యుత్ భవనంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం ఉద్యోగుల్లో బాధ్యతా భావాన్ని పెంచి యువతకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

ఆఫ్రాణజూ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని విద్యుత్ భవనంలో ఏర్పాటు చేయడం సంస్థకు గౌరవకరమైన విషయమని తెలిపారు. తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విగ్రహం ఏర్పాటుకు అభ్యర్థించగా, మహనీయుల విగ్రహాలు సంస్థ ప్రాంగణంలో ఉండటం ఉద్యోగులకు స్ఫూర్తినిచ్చే అంశమని భావించి వెంటనే అనుమతినిచ్చినట్లు తెలిపారు.

అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, ముఖ్యంగా సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని సూచించారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చూపిన దూరదృష్టి వల్లే నేటి భారతదేశం స్థిరమైన ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని కొనియాడారు.

అంబేద్కర్ సేవలకు మనం ఎప్పటికీ ఋణపడి ఉంటామని, ఆ ఋణాన్ని తీర్చుకోవాలంటే ఆయన చూపిన మార్గంలో నడవడం, రాజ్యాంగ విలువలను కాపాడడం అత్యవసరమని తెలిపారు. విద్యుత్ భవనంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అంబేద్కర్ కి మనం అందించే గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (టెక్నికల్) కె. గురవయ్య , జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు , ట్రైనీ కలెక్టర్ పవన్ కుమార్ , చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ. జనార్దన్ నాయుడు , జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం , ఎస్సీ/ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర, డిస్కం జిల్లా నాయకులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, అకౌంట్స్ విభాగం అధికారులు మరియు జిల్లాలోని సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్టాక్ నిల్వచేసి కృత్రిమ కొరత సృష్టిస్తే లైసెన్స్ రద్దు.

**-డీజిల్, పెట్రోల్ కొరత ఉందనే వదంతులు నమ్మవద్దు.**
**- కుందుర్పి తహసీల్దార్, ఎస్ఐ.**

**కుందుర్పి, ఏప్రిల్ 28 (జన సముద్రం న్యూస్):**

పెట్రోల్, డీజిల్ బంకుల యజమానులు స్టాక్ నిల్వచేసి కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టరీత్యా చర్యలతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని కుందుర్పి మండల తహసీల్దార్ దాసరి ఓబులేష్, స్థానిక ఎస్ఐ జి. మహేష్ హెచ్చరించారు.

సోమవారం మండల కేంద్రమైన కుందుర్పిలోని మారుతి కిసాన్ సేవ రిటైల్ ఔట్‌లెట్ పెట్రోల్ బంక్‌ను రెవెన్యూ, పోలీసు అధికారులు తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు.

అధికారుల సూచనలు:

నిల్వలు ఉన్నాయి: కుందుర్పి పెట్రోల్ బంక్‌లో పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, కొరత లేదని వారు స్పష్టం చేశారు.

వదంతులు నమ్మవద్దు: పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వదంతులను ఎవరూ నమ్మవద్దని కోరారు.

వినియోగదారులకు విజ్ఞప్తి: అవసరానికి మించి పెట్రోల్,డీజిల్‌కొనుగోలుచేయవద్దనివినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

హెచ్చరిక: ఎవరైనా బంకు యజమానులు స్టాక్ నిల్వచేసినా, కృత్రిమ కొరత సృష్టించినా చట్టపరమైన చర్యలతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

ఈ తనిఖీల్లో రెవెన్యూ, పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పశ్చిమగోదావరి జిల్లా సెక్రటరీగా నియమితులైన శెట్టిం వరప్రసాద్ మాదిగ

**భీమవరం ఏప్రిల్ 28 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా నుంచి వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ప్రజానీకానికి ప్రత్యేక సామజిక ఉద్యమ నమస్కారలు, నేను చేసిన ప్రజాసేవను గుర్తుంచుకుని జిల్లా రాష్ట్ర జాతీయ నాయకుల సమక్షంలో,నాకు అండగా నిలిచినా జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేస్తున్నాను.





పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఉద్యమ స్ఫూర్తితో ప్రజాసేవకి అంకిత భావంతో సీత్తశుద్ధితో పనిచేస్తానని మీరు నన్ను నమ్మి అప్పగించిన బాధ్యతని తప్పనిసరిగా నేరవేరుస్తానని నేను నమ్మిన ఉద్యమ సిద్ధాంతంపై ప్రమాణం చేస్తున్నాను.

# తప్పిన ప్రాణాపాయం - డివైడర్ పైకి ఎక్కిన కారు

**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**ఏప్రియల్ 28/ జనసముద్రం న్యూస్ :**

రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక కారణంగా ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ఘటన రాజంపేట సమీపంలో చోటుచేసుకుంది. అదృష్టవశాత్తూ కారులోని ప్రయాణికులు క్షేమంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా లారీల్లో ఇసుకనుతరలిస్తుండటంతోరహదారులు ఇసుకమయంగా మారుతున్నాయి.

ఇసుక లారీలకు పట్టాలు కప్పకపోవడంతో రోడ్డుపై ఇసుక జారి పడుతోంది. నిత్యం వందలాది లారీలు తిరుగుతున్నా ఆర్అండ్‌బీ, రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు



మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై ఇసుకను తొలగించాలని, నిబంధనలు ఉల్లంఘించే లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మండల సర్వసభ సమావేశం



**మొగల్తూరు ఏప్రిల్ 28 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో చేపట్టినఅభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రోడ్ల మరమ్మతులు, విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మొగల్తూరు జడ్పిటిసి తిరుమనీ బాబ్జి, ఇంచార్జ్ ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో మేడిది నవీన్ కిరణ్, మండల తాసిల్దార్ కె రాజ్ కిషోర్, వైస్ ఎంపీపీ 2 కౌరు సీతామాలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయ సూపర్నెంట్ ఎన్ఎస్వెచ్ శ్రీనివాస్, సిడిపిఓ బి ఊర్మిల, వెలుగు ఎపిఎం కె జ్యోతి రాణి, పంచాయతీరాజ్ ఏఈ అరటి కట్ల వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రావు, ఏవో అబ్దుల్ రహీం, ఇరిగేషన్ ఎ.ఈ.రాంబాబు, ఎంపీటీసీలు గ్రామ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నం-పోలవరం ఫెర్రీ వేలం

**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**ఏప్రియల్ 28/ జనసముద్రం న్యూస్ :**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పురుషోత్తపట్నం-పోలవరం ఫెర్రీ వేలంపాటలో పాలడుగు రత్నాజీ రావు అత్యధికంగా రూ. 36,54,999 టెండర్ వేసి పాటను దక్కించుకున్నారు. నలుగురు పోటీదారులు పాల్గొన్న ఈ వేలం ప్రక్రియను జిల్లా ప్రజా పరిషత్ ఆర్.ఓ. కె. శ్రీనివాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ ప్రస్తుత ప్రతిపాదనలను తుది అనుమతి కోసం కాకినాడ జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి పంపినట్లు తెలిపారు. వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని నిబంధనల ప్రకారం పురుషోత్తపట్నం, పోలవరం ఒక్కొక్క గ్రామపంచాయతీలకు 12.5 శాతం చొప్పున, సీతానగరం, పోలవరం ఒక్కొక్కమండల పరిషత్ లకు 25 శాతం చొప్పున, కాకినాడ, ఏలూరు ఒక్కొక్క జిల్లా పరిషత్ లకు 12.5 శాతం చొప్పున విభజించడం



జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ఎం.పి.పి జి.జ్యోత్స్న, పోలవరం ఎం.పి.పి ఎస్.వెంకట రెడ్డి, ఇంచార్జ్ ఎం.డి.ఓ కె.వి.ఎస్.ఎస్.ఎస్. మూర్తి మరియు డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి.రెడ్డి, ఏవో సుబ్రహ్మణ్యం, సంయుక్త కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభు చారిటబుల్ డెవలప్ మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**దొనకొండ ఏప్రిల్ 28 జన సముద్రం :**

మండలంలోని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభు చారిటబుల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ యల్ రామకృష్ణ చే చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిమూలపు ప్రభుదాసు. ప్రసాద్ సుధాకర్. జాకబ్. విల్సన్. ఎన్ సుదీర్. ఎం కొండయ్య. కె మోహన్ రావు. ఎగ్గొని రవికుమార్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మేడే ఘనంగా నిర్వహించాలి



**మొగల్తూరు ఏప్రిల్ 28**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

కార్మికులు మే డే ఉత్సవాల్లో పాల్గొనాలని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు భవనం నందు కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మే డే ఘనంగా నిర్వహించాలని మొగల్తూరు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్మికుల శ్రమ సూచకగా కార్మిక జెండాలను ఎగుర వేయాలని అన్నారు. మొగల్తూరు సిఐటియు భవనం నందు జరిగే సభ మెయిన్ రోడ్డు కూడలిలో జరిగే ప్రదర్శనకు అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేడను జయప్రదం చేయాలని అన్నారు. కార్మిక చట్టాల సాధనకు మరియు ఎనిమిది గంటల పని విధానం కనీస వేతనం 26 వేల రూపాయలు డిమాండ్ కు సిఐటియు సంఘం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యడ్ల. చిట్టిబాబు చిలకలపూడి నాగేశ్వరరావు, జి పెద్దింట్లు ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభించడం ఒక చారిత్రాత్మక ఘట్టం.

**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ ఏప్రిల్ 28**



రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ సంస్థను తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతగానో కృషి చేశారు.. ఇందుకు సీఎంకి, మంత్రికి అభినందనలు తాగునీటి మరియు విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ఆర్.డబ్ల్యు.ఎస్ విద్యుత్, మరియు పంచాయతీ రాజ్ మూడు శాఖలతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు గ్రామస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లను బాధ్యులను చేస్తూ 'ఫస్ట్ రెస్పాన్స్' వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నాం వేసవిలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా పక్కా ప్రణాళికలు అమలుకు చర్యలు ప్రెస్ మీట్ లో రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..

అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంగళవారం రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, దీనివల్ల భవిష్యత్ తరాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ సంస్థను తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ చేసిన కృషిని మంత్రి అభినందించారు. ఉమ్మడి రాష్ట్రంలో హైటెక్ సిటీ నిర్మించడం ద్వారా ఐటీ రంగంలో తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ మరియు డేటా సెంటర్ల ద్వారా అదే విధమైన మార్పు రాబోతుందన్నారు. రాష్ట్రంలో క్వాంటం టెక్నాలజీ మరియు డేటా సెంటర్ల ఏర్పాటుతో రాబోయే 20 ఏళ్లలో ఎక్కడ ఉద్యోగ అవకాశాలకు ప్లాట్ఫారంగా మారుతుందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అమరరాజా వంటి పరిశ్రమలు రాష్ట్రం వదిలి వెళ్ళిపోయాయని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రెడిట్ కోసం కాకుండా అభివృద్ధి కోసం పనిచేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వంలో వస్తున్న ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనని, ఎకో సిస్టం క్రియేట్ చేస్తామన్నారు. అన్ని విషయాల్లోనూ తమ లక్ష్యాన్ని సాధించి తీరుతామన్నారు.

వేసవి చాలా తీవ్రంగా ఉందని, వేసవిలో త్రాగునీటి సరఫరాపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం, శ్రీ సత్యసాయి వాటర్ బోర్డు స్కీమ్, సిపిడబ్ల్యూ స్కీమ్స్, గ్రామస్థాయిలో పథకాల గురించి అనలైజ్ చేసామన్నారు. జిల్లాలో శ్రీ సత్యసాయి తాగునీటి పథకానికి సంబంధించి విద్యుత్ శాఖకు దాదాపు రూ. 310 కోట్ల బకాయిలు ఉన్నాయని, అలాగే ఉద్యోగుల జీతాల కోసం మరో రూ. 30 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. పిఏబిఆర్ వద్ద పంపింగ్ కేంద్రాలలో మోటార్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, స్టాండ్‌బై మోటార్లు కూడా అందుబాటులో లేకపోవడం వల్ల నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, పీఏబీఆర్ డ్యామ్ వద్ద మోటార్ల మరమ్మతుల కోసం తక్షణమే రూ. 3.5 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. తాగునీటి మరియు విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి మూడు శాఖలతో (తాగునీటి, విద్యుత్, మరియు పంచాయతీ రాజ్) కలిపి ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో పైపులు పగిలినా లేదా విద్యుత్ సమస్యలు తలెత్తినా గంట వ్యవధిలోనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లను బాధ్యులను చేస్తూ 'ఫస్ట్ రెస్పాన్స్' వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, పంపింగ్ సమయాన్ని పెంచాలని అధికారులను ఆదేశించామన్నారు. ఎక్కడైనా 18 గంటల పంపింగ్ ఉంటే దానిని 20 గంటలకు, 20 గంటలు ఉన్న చోట 22 గంటలకు పెంచాలని సూచించామన్నారు.

సత్యసాయి మరియు శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాల్లో ఎలక్ట్రికల్ మరియు పైపులైన్ల మరమ్మతుల కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలని, స్టాండ్‌బై మోటార్లను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఎల్ నినో ప్రభావంతో ఎండలు పెరిగే అవకాశం ఉన్నందున, జూన్ వరకు అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు. కంట్రోల్ రూమ్ నంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. గత ప్రభుత్వ కాలం నుండి పేరుకుపోయిన సుమారు రూ. 300 - 400 కోట్ల బకాయిల వల్ల వ్యవస్థ బలహీనపడిందని, ముఖ్యంగా కార్మికుల జీతాలు మరియు కనీస నిర్వహణ ఖర్చుల కోసం సుమారు రూ. 40 కోట్లు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ రాజ్, సచివాలయ వ్యవస్థ మరియు విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్న తరుణంలో, రిజర్వాయర్లలో నీటి నిల్వలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మరియు భవిష్యత్తు అవసరాల కోసం 'సబ్ సర్ఫేస్ చెక్ డ్యామ్'ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు

# జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ సరఫరాకు సంబంధించి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. ఇంధన నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయి..

**జనసముద్రం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 28**



పెట్రోల్ బంకుల్లో ఎటువంటి అక్రమాలు జరగకుండా తహశీల్దార్ల ద్వారా నిరంతరం తనిఖీలు చేయిస్తున్నాం పెద్ద పరిశ్రమలు మరియు లాజిస్టిక్ సంస్థలు రిటైల్ బంకుల నుండి కాకుండా నేరుగా కంపెనీల నుండే ఇంధనాన్ని తీసుకోవాలి.. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటాం ఇంధన సరఫరాకు సంబంధించి ఏదైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలి

**-: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

- పెట్రోల్ బంకు యాజమాన్యాలు ఇంధనాన్ని అధిక ధరలకు అమ్మడం లేదా బ్లాక్ మార్కెటింగ్ చేయడం వంటి పనులు చేయకూడదు.. అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- జిల్లా ఎస్పీ పి.జగదీష్

- అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లాలో డీజిల్ మరియు పెట్రోల్ సరఫరా, ప్రస్తుత పరిస్థితులపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ సరఫరాకు సంబంధించి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. జిల్లాలో ఇంధన నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం సాధారణ సేల్స్ కన్నా 25 శాతం అదనంగా పెట్రోల్ డీజిల్ అమ్మకాలు అవుతున్నాయన్నారు. జిల్లాలో సోమవారం పెట్రోల్ 750 కిలోలీటర్లు అందుబాటులో ఉండగా, ప్రస్తుతం 984 కిలోలీటర్ల పెట్రోల్ నిల్వ ఉందని, ఇది సగటు వినియోగం ప్రకారం కనీసం 4 రోజులకు సరిపోతుందన్నారు. డీజిల్ కు సంబంధించి జిల్లాలో సోమవారం 784 కిలోలీటర్ల ఉండగా, ఈరోజు 947 కిలోలీటర్ల డీజిల్ అందుబాటులో ఉందని, ఇది కనీసం రెండున్నర రోజులకు సరిపోతుందన్నారు. జిల్లాలో ఇంధనం కొనుగోలు తగ్గాయని, స్టాక్ అందుబాటు పెరిగాయని, స్టాక్ పెంచుకుంటూ పోతామన్నారు. జనాల్లో ప్యానిక్ భయం కొంతవరకు తగ్గిందని అర్థమవుతుందన్నారు. సోమవారంతో పోలిస్తే ఇంధన నిల్వలు గణనీయంగా పెరిగాయని, ఇంధన సరఫరా నిరంతరంగా కొనసాగుతోందన్నారు. సోమవారం 16 పంపులు డ్రైడ్ అప్ అయ్యాయని వాటిలో ఇండెంట్ పెట్టిన 8 గం.ల లోపు స్టాక్ రావడం జరుగుతోందని అన్నారు. ఈరోజు నివేదిక మేరకు 9 పంపులు డ్రైడ్ అప్ అయ్యాయని, వాటిల్లో సాయంత్రంలోపు ఇంధనం అందుబాటులో ఉంచేందుకుఖచ్చితంగాచర్యలుతీసుకుంటామన్నారు. స్టాక్ ఇంకనూ 10 నుండి 20 శాతం ఉండగానే పెట్రోల్ బంకులు ఇండెంట్ పెట్టమని చెబుతున్నామన్నారు. పెట్రోల్, డీజిల్ ప్రతి ఒక్కరికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పెట్రోల్ బంకుల్లో ఎటువంటి అక్రమాలు జరగకుండా తహశీల్దార్ల ద్వారా నిరంతరం తనిఖీలు చేయిస్తున్నామన్నారు. పెద్ద పరిశ్రమలు మరియు లాజిస్టిక్ సంస్థలు రిటైల్ బంకుల నుండి కాకుండా నేరుగా కంపెనీల నుండే ఇంధనాన్ని తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూసేందుకు గుత్తి, గుంతకల్ మరియు కడపలోని ఆయిల్ ప్లాంట్ల వద్ద ముగ్గురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను నియమించామన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సిబ్బంది మరియు వీఆర్వోలు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. ఇంధన సరఫరాకు సంబంధించి ఏదైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. కంట్రోల్ రూమ్ కు 96 కాల్స్ రావడం జరిగిందని, వాటికి అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేశామని,ఫిర్యాదుదారులకుఅవగాహనకల్పించమని, ప్రస్తుతం ప్యానిక్ భయం తగ్గించగలిగామన్నారు. ప్రజలు ఆందోళనతో అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం తగ్గించాలని, ప్రస్తుతం ప్యానిక్ బయింగ్ తగ్గుముఖం పట్టిందన్నారు. నిల్వ ఉంచుకోవడం వలన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

- ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సాధారణంగా ఉందన్నారు. అన్ని పెట్రోల్ బంకుల్లో తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు.

ప్రజలు అనవసరంగా భయాందోళనలకు (Panic buying) గురికావద్దని, అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దన్నారు. అన్ని పెట్రోల్ బంకుల వద్ద పోలీసులు మరియు రెవెన్యూ (విఆర్ఓ) సిబ్బందిని నియమించామని, నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసే వారిపై సిసిటివి కెమెరాల ద్వారా నిఘా ఉంచడం జరుగుతోందన్నారు. పెట్రోల్ బంకు యాజమాన్యాలు ఇంధనాన్ని అధిక ధరలకు అమ్మడం లేదా బ్లాక్ మార్కెటింగ్ చేయడం వంటి పనులు చేయకూడదని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాలో పాత ఫోటోలు, వీడియోలను పెట్టి పెట్రోల్ కొరత ఉన్నట్లు తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే 6 మందికి నోటీసులు కూడా జారీ చేశామన్నారు. సాధారణ బంకుల్లాగే పోలీస్ పెట్రోల్ బంకులో కూడా స్టాక్ అందుబాటులో ఉంది మరియు ప్రజలకు పంపిణీ జరుగుతోందన్నారు. ఇంధన కొరత లేదు, కాబట్టి ప్రజలు పుకార్లను నమ్మవద్దని మరియు శాంతిభద్రతలకు సహకరించాలన్నారు.

- ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం ఐన ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం

## భక్తులు విరివిగా పాల్గొనాలని కమిటీ సభ్యులు పిలుపు



**మొగల్తూరు ఏప్రిల్ 28 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

ఆంజనేయ స్వామి వారి నూతన ఆలయం లో శిఖర విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు నేటి ఉదయం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి.

మొగల్తూరు మండల పరిధిలోని మార్కెట్ వీధిలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు ఈ నెల 28 నుంచి 30 తేదీ వరకు భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, భక్తులు భారీగా హాజరుకానున్నారు.

మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని కమిటీ సభ్యులు తెలియజేశారు. 28వ తేదీన యాగశాల ప్రవేశం, అంకురార్పణ, గణపతి పూజలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. 29వ తేదీన వివిధ హోమాలు, పూజలు జరుగుతాయి. 30వ తేదీ ఉదయం 7.28 గంటలకు ప్రధానంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు.

అదే రోజు ఉదయం 11 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దాతలు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

ఈ మహోత్సవానికి ఈ మహోత్సవంలో భాగస్వాములు కావాలనుకునే వారు కమిటీ వారిని సంప్రదించాలని కోరారు.

# సంస్కరణకర్త చంద్రబాబుకు సముచిత గుర్తింపు..!

- ఏపీకి తలమానికం గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్..!
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

**జనసముద్రంన్యూస్,వెల్దుర్తి, ఏప్రిల్ 28;**



దేశంలోనే సమర్థవంతమైన ముఖ్యమంత్రిగా, అన్నీ రంగాల్లో సమూల సంస్కరణకర్తైనా నారా చంద్రబాబు నాయుడుకు ఎకనమిక్ టైమ్స్ వారు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డు అందించి, సత్కరించడం తెలుగు జాతికే గర్వకారణమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక క్యాపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమాశేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి పదుల సంఖ్యలో అంతర్జాతీయ సంస్థలు వరుసపెట్టి వచ్చి రూ. 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు పెడుతున్నాయంటే దానికి కారణం చంద్రబాబు నాయుడు దార్శనికతే అని కొనియాడారు. మరోవైపు అభివృద్ధిని కూడా అన్నీ రంగాల్లో పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలపై కట్టుదిట్టమైన ముందుచూపు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వంలో వరికపూడిశెలను నిర్మించి తీరుతామని, వచ్చే ఏడాది నాటికి జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందిస్తామన్నారు.

**ఏపీకి తలమానికం గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్..!**

విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ నెలకొల్పడం ఏపీకే తలమానికంగా మారుతోందని ఎమ్మెల్యే జూలకంటి ధీమావ్యక్తం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మాత్రమే కాకుండా, స్పీడ్ ఆఫ్ ఎగ్జిక్యూషన్ లోనూ కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయిలో గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ ఏర్పాటు చేయడం ఒక చరిత్ర అని అభివర్ణించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ క్లౌడ్ ఆధునీకరించడం జరుగుతోందని, సంస్థ స్థాపనతో ప్రపంచ విపణిలో ఏపీ తలెత్తుకు నిలుస్తోందని చెప్పారు. సోలార్, సాంకేతికత, పర్యావరణ, పారిశ్రామిక, టెలికాం రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టి, సంస్థలను స్థాపించేందుకు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఏపీకి క్యూ కట్టడానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్న పారదర్శకత విధానాలేనని వివరించారు.

# తవక్లాపూర్ లో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 28: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలోని ఐక్యత-అభివృద్ధి యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ను స్థానిక సర్పంచ్ కృష్ణయ్య,ఉప సర్పంచ్ అనిల్ రావు,కాంగ్రెస్ నాయకులు నల్లవెల్లి అల్వాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ వంకేశ్వరం అలివేలు వెంకటయ్య రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాలు మానసిక ప్రశాంతతను కలుగజేస్తాయని అన్నారు. ఐక్యత-అభివృద్ధి యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో20 టీంలు పాల్గొంటున్నట్లు తెలియజేశారు. క్రికెట్ పోటీలు నిర్వహించడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# టేకుమట్లలో నూతన బోర్ వెల్ ఏర్పాటు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ ఏప్రిల్ 28,2026:**





టేకుమట్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎనిమిదో వార్డులో త్రాగునీటి కొరత ఉందని వార్డు ప్రజలు, టేకుమట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ బల్ల వెంకటేష్, దృష్టికి తీసుకుపోవడంతో, వెంటనే సమస్యను చెన్నూరు శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోవడంతో, బోర్ వెల్ మంజూరు చేయడంతో మంగళవారం రోజున పనులను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనె ప్రవీణ్, వార్డు సభ్యులు, పాత స్రవంతి, గోనె అశోక్, జలంపల్లి మల్లేష్, డిసిసి సెక్రెటరీ గోనె నరసయ్య, మార్త మారుతి, పాత ప్రశాంత్, చిప్పకుర్తి రామచందర్, ఈగ సురేందర్, భాస్కర్ల కిట్టు పాల్గొన్నారు

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram